# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



శనివారం 25 జనవరి 2025


## మంగంపేటలో 60 లక్షల టన్నుల బరైటీస్ విక్రయానికి ఏపీఎండీసీ మరలా టెండర్లు

రాజంపేట అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త

రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థకు వందల కోట్ల ఆదాయం సమకూరే, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట బరైటీస్ ప్రాజెక్టులో ఒకేసారి 60 లక్షల మెట్రిక్ టన్నుల బరైటీస్ ఖనిజాన్ని విక్రయించేందుకు నిర్ణయించింది. ఈ మేరకు ఏపీఎండిసి రాష్ట్ర మేనేజింగ్ డైరెక్టర్ శుక్రవారం టెండర్ ఉత్తర్వులను జారీ చేశారు. గత ఎడాది డిసెంబర్ 26న ఏపీఎండిసి మంగంపేట గనుల నుంచి లక్ష టన్నులు ఏ గ్రేడ్ ,5 లక్షల టన్నులు బి గ్రేడ్ ,20 లక్షల టన్నులు సిడి డబ్ల్యు, బల్కుగా 60 లక్షల సి డి డబ్ల్యూ గ్రేడ్ ఖనిజం విక్రయించేందుకు టెండర్లు పిలిచింది. బల్క్ టెండర్లపై పలువురు హైకోర్టులో దాఖలు తీశారు. గురువారం హైకోర్టులో విచారణ జరిగింది.దీంతో వాదోపవాదాలు విన్న తర్వాత హైకోర్టు సంస్థకు బల్క్ టెండర్లు నిర్వహించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. హైకోర్టు తీర్పు తర్వాతే శుక్రవారం బల్క్ టెండర్లు నిర్వహించేందుకు టెండర్ ప్రక్రియ ప్రారంభించినట్లు తెలుస్తోంది. రెండోసారి టెండర్లు నిర్వహిస్తున్న నేపథ్యంలో గతంలో 21 రోజులు టెండర్లో పాల్గొనేందుకు గడువు ఇవ్వగా తాజాగా 14 రోజులు మాత్రమే గడువు ఇచ్చింది. ఫిబ్రవరి 6న బల్క్ టెండర్లకు సంబంధించిన షెడ్యూల్స్ ఓపెన్ చేస్తారు. బల్క్ టెండర్ల ప్రక్రియ ముగిసిన తర్వాతే ఏ ,బి, సి గ్రేడ్ల టెండర్లకు సంబంచిన సమాచారాన్ని కూడా అదేరోజు ఓపెన్ చేస్తారని ఏపీఎండిసి వర్గాల ద్వారా తెలిసింది.

## శ్రీఈశ్వరి మహాదేవి సన్నిధిలో సామూహిక కుంకుమార్చన

బ్రహ్మంగారి మఠం: జనవరి 24 ప్రభాతవార్తః



జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి పౌత్రి జగన్మాత శ్రీ ఈశ్వరీమహాదేవి మఠము నందు మఠాధిపతులు శ్రీ వీరశివకుమారస్వాముల వారి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కోవూరు వాస్తవ్యులు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములవారి భక్త బృందం సామూహిక కుంకుమార్చనలును వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు మఠం ప్రాంగణంలో అందజేశారు ఈ కార్యక్రమాలకు విచ్చేయు భక్తులకు మూడురోజులు మూడు పూటల అన్నదాన కార్యక్రమం ఈశ్వరీదేవి మఠం నందు కోవూరు వాస్తవ్యులు వైభవంగా నిర్వహిస్తున్నారని కార్యనిర్వహణ అధికారి జగన్మోహన్ రెడ్డి తెలిపారు కావున భక్తులు పురప్రజలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు తెలియజేశారు.

# ప్రక్షాళనదిశగా సచివాలయాలు

### కసరత్తు ప్రారంభించిన కూటమిప్రభుత్వం... మెరుగైన సేవలు అందించడానికి అవకాశం

పీలేరు, జనవరి 24 ప్రభాతవార్తః

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలో కూటమి ప్రభుత్వం ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఉద్యోగులు.. హేతుబద్ధీకరణకు మంత్రి మండలి సమ్మతించింది.. ప్రభుత్వ మార్గ దర్శకాలు మేరకు కొన్నిమార్పులు చేర్పులు చేసుకోనున్నాయి. కూటమి ప్రభుత్వం సచివాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు శ్రీకారం చుట్టింది.

**కాలక్షేపానికే పరిమితం!**

2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చింది. రెండువేల జనాభాకు గ్రామ సచివాలయం. నాలుగువేల జనాభా ఉంటే వార్డు సచివాలయాలను ఏర్పాటుచేసింది. ఈవిధంగా జిల్లా వ్యాప్తంగా 501గ్రామవార్డు సచివాలయాలు ఉండగా 5429 మంది ఉద్యోగస్తులు ఎంపికైయ్యారు. ప్రస్తుతం 4259 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో గరిష్టంగా 10 నుంచి 5 గ్రామ వార్డు సచివాలయాలు ఉన్నాయి. గ్రామ సచివాలయాల్లో గరిష్టంగా 11 మంది ఉద్యోగస్తులు ఉన్నారు. వార్డు సచివాలయాల్లో 10 మంది ఉద్యోగులు తక్కువ లేకుండా ఉన్నారు. వీరు కార్యాలయాలకు సమయపాలన లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు రావడం పోవడం జరుగుతుండేది. వచ్చిన వారు ఏదో కాల క్షేపానికి వచ్చినట్లు వచ్చి వెలుతుండేవారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా క్షేత్రస్థాయిలో విచారణ, మండల స్థాయిలో సమావేశాల పేరుతో విధులకు దుమ్మా కొడుతుండేవారు.. ఇలా వారి పాలన అస్తవ్యస్తంగా సాగుతుండేది. మరికొంతమంది ఫేస్ రీడింగ్తో ఎక్కడ నుంచైనా హాజరు వేయవచ్చు అనే నిబంధన ఉండటంతో హాజరు వేసుకుని వారి వారి సొంత పనులకు పరిమితమవుతుండేవారు.

**ప్రక్షాళన దిశగా అడుగులు!.**

ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులను సర్దుబాటుకు శ్రీకారం చుడుతోంది. కొన్ని చోట్ల కీలకమైన ఉద్యోగస్థానాలు ఖాళీగా ఉన్నాయి. గ్రామస్థాయిలో కనీసం 2500 మంది జనాభాను ప్రాతిపదికగా ఉద్యో




గులను నియమించిన లక్ష్యం మేరకు పనిచేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. వీరిలో కొంతమంది ఉద్యోగాలకు రాజీనామా చేసి వెళ్లారు. మరికొంతమంది దీర్ఘకాలిక సెలవులపై వెళ్లినట్లు తెలుస్తోంది. వీటన్నింటికి చెల్లుబాటు అయ్యేవిధంగా ఉద్యోగస్తులను ప్రక్షాళన చేసి సర్దుబాటుకు శ్రీకారం చుట్టింది.

**ఉన్నత విద్యావంతులకు అవకాశం!**

గ్రామ వార్డు సచివాలయాల్లో చాలావరకు ఎంటెక్, బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, డిప్లమో, తదితర విద్యార్హతలు గల ఉద్యోగస్తులు ఉన్నారు.వీరి సేవలను క్షేత్రస్థాయిలో విస్తతంగా వినియోగించుకునేలా కూటమి ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుంది. ఈమేరకు ఉద్యోగస్తుల సీఎఫ్ఎంఎస్ఐడీ సెల్ నెంబరు, విద్యార్హత, కులం, ఉప కుల వివరాలను సేకరించింది. ఉన్నత చదువులు చదివి సబ్జెక్టు వారిగా వివరాలు సేకరించింది. వీరిని నైపుణ్యాభివద్ధి పరిశ్రమల ఏర్పాటు, ఆహార శుద్ధి, మార్కెటింగ్, ఉపాధిపై సాంకేతిక శిక్షణ ఇవ్వనుంది. తద్వారా ఔత్సాహిక యువతను గుర్తించేలా ప్రణాళిక సిద్ధం చేసింది.

## కడప రవాణా శాఖలో కీచక అధికారిపై మంత్రి వేటు..

**బాధిత మహిళలకు అండగా ఉంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ..**

**బాధితురాలికి ఫోన్ పరామర్శ కుటుంబ సభ్యులకు అండ..**

కడప జనవరి 24 ప్రభాతవార్త :



రవాణా శాఖలో మహిళా ఉద్యోగుల పట్ల లైంగిక వేధింపులు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడుతున్న ఉన్నతాధికారి తీరుపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. సదరు అధికారి దుష్ప్రవర్తనపై మీడియాలో వార్తలు రావడం దురదృష్టకరమని తెలుపుతూ ఈ సంఘటనను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై సదరు ఉన్నత అధికారిని తక్షణమే విధుల నుండి తొలగించి కేంద్ర కార్యాలయానికీ సరెండర్ చేశామన్నారు. ఒక సీనియర్ అధికారి ద్వారా తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి అందుకు కారకులైన ఉన్నత అధికారిపై శాఖపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం ఇటువంటి దుష్ప్రవర్తనను ఉపేక్షించేది లేదని తెలిపారు. బాధిత మహిళలకు అండగా నిలిచి భరోసా కల్పిస్తామని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని, ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా ఎదురైతే వెంటనే నిర్భయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ ఒక్కరూ కూడా కిందిస్థాయి ఉద్యోగుల పట్ల మంచిగా మెలగాలని, రవాణా శాఖకు కీర్తి తెచ్చేలా విధులు నిర్వహించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీచేశారు.

**బాధితురాలిని ఫోన్ పరామర్శించిన మంత్రి**

కడప జిల్లా రవాణా అధికారి నుండి లైంగిక వేధింపులకు గురైన మహిళా ఉద్యోగితో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. కుటుంబ సభ్యలతో మాట్లాడి అండగా ఉంటామని మంత్రి ధైర్యం చెప్పారు. ఇప్పటికే నిందితుడిని పై చర్య ఆదేశాలు ఇచ్చామని, శిక్ష పడేలా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దుష్ప్రవర్తనకు పాల్పడిన అధికారిపై చట్టప్రకారం కఠినంగా శిక్షిస్తామని భరోసా కల్పించారు.

## జిల్లాలో కల్లుగీత కులాలకు 11 మద్యం షాపులు



రాయచోటి జనవరి 24 ప్రభాతవార్త

జిల్లాలో కల్లుగీత కులాలకు 11 మద్యం షాపులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్వారం రాయచోటి కలెక్టరేట్ నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కల్లుగీత కులాలకు సంబంధించి అత్యంత పారదర్శకంగా జిల్లాకు ప్రకటించిన 11 మద్యం షాపులను కలెక్టర్ లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాలను కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో కల్లుగీత వారికి సంబంధించి కేటాయించిన 11 మద్యం షాపులను ప్రభుత్వ నిబంధనల మేరకు కల్లుగీత సామాజిక వర్గంలో ఉపకులాలైన గౌడ్, ఈడిగ, గౌడ్, గౌండ్ల నాలుగు ఉప కులాలకు బహిరంగంగా లాటరీ పద్ధతిలో షాపులు కేటాయించడం జరిగింది. రాయచోటి, మదనపల్లి, రాజంపేట మున్సిపాలిటీలు, అలాగే మండలాలకు ఈ 11 షాపులు కేటాయించబడ్డాయి. ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా బహిరంగంగా ఆ వర్గాలకు సంబంధించిన పెద్దలు మీడియా ప్రతినిధుల సమక్షంలో లాటరీ పద్ధతిలో వీడియోగ్రఫీ చేస్తూ నిర్వహించాం. షాపుల కేటాయింపుపై ఎక్సైజ్ శాఖ ధ్రువీకరణ పత్రాలను జారీ చేస్తుందని, ప్రభుత్వ మార్గదర్శక రమేరకు తదుపరిచారులు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. లాటరీ ద్వారా కేటాయింపులు జరిగినవి.ఈ లాటరీ ద్వారా గీత కులాల ఉప కులాలకు కేటాయించబడిన షాపులు వివరాలు పీలేరు మండలం 1. గౌండ్లగౌండ్ల 2) B. కొత్తకోట రూరల్ గౌడ్ (GOUD) 3) మదనపల్లి మున్సిపాలిటీ ఈడిగ 4) రాజంపేట మున్సిపాలిటీ ఈడిగ 5) తంబళ్లపల్లి మండలం ఈడిగ 6) రామసముద్రం మండలం ఈడిగ 7) నిమ్మనపల్లి మండలం ఈడిగ 8) కలకడ మండలం ఈడిగ 9) వీరబల్లి మండలం ఈడిగ 10) నందలూరు మండలం గౌడ 11) రాయచోటి మున్సిపాలిటీ గౌడ్. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ ఎక్సయిజ్ అధికారి బి.మధుసూదన్ AES వై. జోగేంద్ర, BC వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్ బాబు మరియు గీత కార్మిక కులాలకు చెందిన వారు పాల్గొన్నారు.

## గీత కులాలకు లాటరీ పద్దతిలో మద్యం షాపులకు ఎంపిక

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

కడప జనవరి 24 ప్రభాతవార్త :



జిల్లాలో గీత కులాలకు సంబంధించి 14 మద్యం షాపులకు లాటరీ పద్దతిలో ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గీత కులాలకు లాటరీ పద్దతిలో 14 మద్యం షాపులు ఎంపిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తొలుత జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి లాటరీ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024, 2026 సంవత్సరం కు సంబంధించి మద్యం షాపులకు గీత కులాల ఎంపికకు లాటరీ ద్వారా పారదర్శక కేటాయింపు ప్రక్రియను ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో గీత కులాల కు సంబంధించి ఈడీగ, గౌడ్, గౌండ్ల, గౌడ నాలుగు కులాలకు మద్యం షాపుల కేటాయింపుకు లాటరీ పద్దతి ద్వారా కులాల ఎంపిక ప్రక్రియ జరిగిందని అన్నారు. ఇందులో మైదుకూరు మున్సిపాలిటీకి ఈడీగ, వేముల మండలంకి గౌడ్, వల్లూరు మండలంకి ఈడీగ, పెద్దముడియం మండలంకి గౌడ్, పులివెందుల మున్సిపాలిటీకి గౌడ్, ఎస్. ఎ. కాశీనాయన మండలంకి ఈడీగ, ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి ఈడీగ, బద్వేలు మున్సిపాలిటీకి ఈడీగ, ప్రొద్దుటూరు రూరల్ కు ఈడీగ , కాజీపేట మండలం కు గౌడ్, చక్రాయపేట మండలంకు ఈడీగ , కడప మున్సిపాలిటీ కు ఈడీగ, వి.ఎన్. పల్లి మండలం కు గౌండ్ల, చింతకొమ్మదిన్నె మండలం కు గౌడ ఉప కులాలను లాటరీ ద్వారా 14 మద్యం షాపులకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ లాటరీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే జిల్లా ప్రొబిహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి గజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, దుకాణాలకు ( ఆన్లైన్/ ఆఫ్లైన్ /హైబ్రిడ్ మోడ్) ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుల నమోదు మరియు సమర్పణ ఉంటుందని అన్నారు. ఫిబ్రవరి 6వ తేదీన దరఖాస్తుల పరిశీలన లాటరీ కి సంబంధించిన సన్నాహాలు జరుగుతాయన్నారు. ఫిబ్రవరి 7వ తేదీన జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ ప్రక్రియ ద్వారా షాపుల కేటాయింపు జరుగుతుందని ఎంపికైన దరఖాస్తుదారులకు సమాచారం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవి కుమార్, సి.ఐ. కృష్ణ కుమార్, జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి భారత్ కుమార్ రెడ్డి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందుల బెడదతో వేరుశనగ రైతన్న కుదేలు

**పంట చేతికందే సమయంలో దున్నేసాయంటూ రైతులు ఆవేదన**

**వేల రూపాయల పెట్టుబడి అడవి పందులతో ఆవిరి**

లక్కిరెడ్డిపల్లె ; జనవరి 24, ప్రభాతవార్త



అడవి పందులు బెడదతో వేరుశనగ పంట సాగు చేసిన రైతన్నలు బెంబేలెత్తిపోతున్నారు. అసలే కరువు ప్రాంతం అరకోరా బోర్లలో ఉన్న నీటిని నమ్ముకుని పంటలు సాగు చేసుకున్నారు. ఎకరా వేరుశనగ పంట సాగుకు 30 వేల నుండి 40 పైబడి పెట్టుబడి ఖర్చులు అధికంగా అవుతున్నాయని రైతులు వాపోతున్నారు. దీనికి తోడు, ఎరువులు పురుగుమందులు తడిసి మోపెడవుతున్న కరుణంలో పంట చేతికందుతుంది అనుకునే సమయంలో అడవి పందులతో పాటు మిగతా వన్యమృగాల బెడదతో కాపలా కాస్తూ ఉన్నా కూడా వేరుశనగ పంట వన్య మృగాల బారిన పడక తప్పడం లేదు అంటూ రైతులు ఆవేదన చెందుతూ కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. అందులో భాగంగానే మండలంలోని కస్తూరి రాజు గారి పల్లె పంచాయతీ బత్తినవానపల్లి కు చెందిన లక్ష్మీ రెడ్డి అనే రైతు సంబంధించి ఐదు ఎకరాల పొలం వేరుశనగ సాగు చేసిన నేపథ్యంలో బుధవారం రాత్రి అడవి పందుల గుంపు వేరుశనగ పంట మీద పడి ఎక్కడికక్కడ చిందరవందరగా దున్నేసి నాశనం చేసే అంటూ ఆ రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ విలపించారు. ఇప్పటికే రెండు లక్షల పైబడి వేరుశనగ పంట పై పెట్టుబడి పెట్టాను అంటూ ఆవేదన చెందారు. రాత్రి సమయాలలో పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న రైతులను కూడా లెక్క చేయకుండా అడవిపందుల మంద అంట పైపడి దున్నేశాయని ఆయన అన్నారు. ఒక మారు వేరుశనగ పంటపై అడవి పందులు దాడి చేస్తే కాయ బయటికి వచ్చిందంటే పగటిపూట పక్షులతో బెడద తప్పదు అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో కూడా అడవి పందుల బెడద రోజురోజుకు పెరిగిపోతుండడంతో రైతులు పంటలు సాగు చేసుకోవాలంటేనే జంకుతున్న పరిస్థితి నెలకొంది. అటవీ శాఖ సిబ్బంది వన్యమృగాల పై దృష్టి సారించి వాటిని అటవీ ప్రాంతంలో ఉండేలా చర్యలు చేపట్టాలని లేకపోతే రైతులు పంటల సాగు చేసుకునే పరిస్థితి రాబోయే రోజుల్లో కనుమరుగు కాక తప్పదని పలువురు రైతులు హెచ్చరిస్తున్నారు. వన్ నెంబర్ గల భార్యనపడి నష్టపోతున్న రైతులకు వ్యవసాయ అధికారులు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అనుమానాస్పద రీతిలో మృతి చెందిన ఉద్యోగి

పులివెందుల, జనవరి 24, ప్రభాతవార్త :



మండల పరిధిలోని కనం పల్లె గ్రామానికి చెందిన కాటమదేవ గణేష్ (27) అనే యువకుడు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కనంపల్లి గ్రామానికి చెందిన కాటమదేవ గంగరాజు ఏకైక సంతానమైన కాటమ దేవ గణేష్ తొండూరు మండలం మల్లెల గ్రామానికి చెందిన రైతు సేవా కేంద్రం నందు పశు సంవర్ధక సహాయకునిగా ( అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్) గా విధులు నిర్వహిస్తున్నారు. ఇతనికి భార్య కవిత తో పాటు నాలుగు సంవత్సరాల అక్షర అనే కుమార్తె కూడా కలదు. ప్రతిరోజు మాదిరిగానే శుక్రవారం విధులకు హాజరై తిరిగి ఇంటికి వచ్చి ఇంటిలో ఎవరూ లేని సందర్భంలో ఉరి వేసుకుని గణేష్ మృతి చెందాడు. అయితే గణేష్ ఎందుకు ఉరి వేసుకున్నారో వివరాలు తెలియ రావలసి ఉంది . విషయం తెలిసిన వెంటనే అర్బన్ ఎస్సై నారాయణస్వామి సంఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించి ఉరి వేసుకోవడానికి గల కారణాలపై ఆరా తీశారు. ఈ సంఘటనపై గణేష్ తండ్రి గంగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ మద్దతు ధరకు కందులు అమ్ముకోవడానికి పేర్లు నమోదు

జమ్మలవడుగు, జనవరి 23, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని పెద్ద దుద్యాల గ్రామంలో సాగు చేసిన శనగ మరియు నువ్వు పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు తెలిపినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పంటలను పరిశీలించి నువ్వు పంటలో సస్యరక్షణ చర్యలు పాటించాలన్నారు. రసం పీల్చే పురుగుల ఉదృతి నివారణకు గాను వేపనూనెను 5 ఎంఎల్ ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. అలాగే రబీలో పంటలు సాగు చేసిన రైతు పంట నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి పథకం ప్రతి రైతు లబ్ధి పొందాలన్నారు. ఖరీఫ్ కంది పంట సాగు చేసిన ప్రతి రైతు ఆర్ఎస్కేలో సిబ్బందిని సంప్రదించి కందులు ప్రభుత్వానికి అమ్ముకోవడానికి తమ పేర్లు, వివరాలనడు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు రామాంజనేయరెడ్డి, ప్రసాద్రెడ్డి, కొండారెడ్డి, నవీన్కుమార్రెడ్డి, పరమేశ్వరరెడ్డి. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల అదుపునకు కఠిన చర్యలు తీసుకుంటాం

**వైఎస్ఆర్ జిల్లా నూతన ఎస్.పిగా బాధ్యతలు స్వీకరించిన ఈజి అశోక్ కుమార్**

కడప జనవరి 24 ప్రభాతవార్త :



జిల్లాలో సైబర్ నేరాలను అదుపు చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని వైఎస్ఆర్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఈజి అశోక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా నూతన ఎస్పి గా ఈజి అశోక్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో ముందుగా సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీకి దేవుని కడప వేద పండితులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పి మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో హోమ్ గార్డు స్థాయి నుండి జిల్లా ఎస్పి వరకూ సమష్టిగా కృషి చేస్తామన్నారు. మహిళలు, చిన్నారులు పట్ల అఘాయిత్యాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేదిలేదని, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు జిల్లా ఎస్పి కార్యాలయానికి రావడానికి ఎలాంటి సంకోచానికి గురికావాల్సిన అవసరం లేదన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహనా కల్పించడానికి మరింత కృషి చేస్తామన్నారు. రూరల్ పోలీసింగ్ ను ప్రజలకు మరింత చేరువ చేస్తామన్నారు. మేధావులు, మీడియా, ప్రజల భాగస్వామ్యంతో ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థను కొనసాగిస్తామన్నారు. తప్పు చేసిన వారికి, తప్పు చేయని వారికి మధ్య తేడా ఏమిటో తెలియచెప్పేలా పోలీసింగ్ అమలు చేస్తామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసింగ్ కు అనుసంధానం చేయడమనే ఆలోచనను జిల్లాలో అమలు చేసేందుకు కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో కడప జిల్లా ఎస్పిగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, రాష్ట్ర డిజిపికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. తన గురించి చెబుతూ తాను జిల్లా ఎస్పీ స్థాయిలో నిలుచున్నానంటే తన తల్లిదండ్రులు సుబ్బయ్య, సవిత్రమ్మలు కల్పించిన విద్య అవకాశాలు, వారి ఆశీసులే అన్నారు. తన సొంత ఊరు అనంతపురం జిల్లా నార్పల అని, 2010 లో గ్రూప్ వన్ పరీక్ష ద్వారా డిఎస్పిగా పోలీసు శాఖలో అడుగుపెట్టిన తాను వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వర్తించడం జరిగిందన్నారు. 2014,17 మధ్య కాలంలో కడప సబ్డివిజనల్ పోలీస్ అధికారిగా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అదనపు ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య ఉన్నారు.



## ఎర్రచదనం అక్రమ రవాణా కేసులో ముగ్గురు నిందితులకు ఐదేళ్లు జైలుశిక్ష

**మూడు లక్షల జరిమానా విధిస్తూ ఎర్రచందనం ప్రత్యేక కోర్టు తీర్పు**

రాజంపేట అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో ముగ్గురు ముద్దాయిలకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయల జరిమానా విధిస్తూ శుక్రవారం తిరుపతి ఎర్రచందనం ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. వివరాలలోకి వెళితే రాజంపేట ఫారెస్ట్ డివిజన్ పరిధిలోని కె.వి.పల్లె మండలం లో ఎర్ర చందనం అక్రమ రవాణా సమాచారంతో 2016 లో అప్పుడు ఎస్ఐ సుమన్ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సంగటివారిపల్లి కు చెందిన సంగటి చిన్నయ్య అలియాస్ బుజ్జన్న,సంగటి సహదేవ,సంగటి వీరభద్ర లపై ఎర్రచందనం అక్రమ రవాణా తోపాటు స్మగ్లింగ్ కేసులను నమోదు చేశారు. ఆ తర్వాత ఎస్సైగా వచ్చిన కేబి శివకుమార్ విచారణ అనంతరం కోర్టుకు నివేదిక సమర్పించారు.నివేదికను తిరుపతి ఆర్ఎస్ఎస్ స్పెషల్ కోర్టుకు అందజేశారు.తిరుపతి ఆర్ఎస్ఎస్ స్పెషల్ కోర్టు కేసును స్వీకరించిన తర్వాత విచారణ జరిగింది. అన్ని కోణాల్లో విచారించిన ఆర్ఎస్ఎస్ ఏడిజె కోర్టు తిరుపతి జిల్లా అడిషనల్ న్యాయమూర్తి ఏ.నరసింహమూర్తి ముగ్గురు ముద్దాయిలకు 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయల జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో 6 నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని తీర్పు వెలువరించారు. ముద్దాయిలకు శిక్ష పడటంలో కృషి చేసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే.కోటేశ్వర్ రెడ్డి. రెడ్ శాండిల్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు బి.రాఘవరెడ్డి, టి.మధు, అప్పటి దర్యాప్తు అధికారి. కే.వీ. పల్లి యస్ఐ, వి.సుమన్, యస్ఐ కే.బి. శివకుమార్, కానిస్టేబుల్ కే.ఆదినారాయణ, కోర్టు అనుసంధానం హెడ్ కానిస్టేబుల్ కే. శ్రీనివాసులును అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు అభినందించారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేసే వారికి ఈ కోర్టు తీర్పు ఒక గుణపాఠం కావాలని జిల్లా వి.విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు.

## చెంగకూరులో పర్యటించిన నిస్సార్‌అహ్మద్

రామసముద్రం, జనవరి 24 ప్రభాతవార్త :



మండలంలోని చెంబకూరు గ్రామ పంచాయితీలనో శుక్రవారం వైఎస్ఆర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ పర్యటించారు. ఈ సందర్భంగా చెంగకూరులోని మసీదు జరిగే ప్రార్థనలకు హాజరయ్యారు. ప్రార్థనలు అనంతరం మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలందరూ ఐక్యంగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్‌సభ్యులు షంశీర్‌అలీ, వైసిపి గ్రామ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు సదుం రవీంద్ర, దండువారిపల్లె శ్రీనివాసులు, దిగువపల్లె రాజన్న, క్రిష్ణమూర్తి, చంద్రశేఖర్, బషీర్, షఫి, విజయరాజు, దిగువపల్లె, శంకర్, ముత్తువల్లిపీరు, నజీర్, షాదిక్ వలీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కబ్జాకు గురైన భూమి స్వాధీనం

రామసముద్రం, జనవరి 24 ప్రభాతవార్త :



వ్యవసాయ భూమి కౌలుకు ఇస్తే భూమి తమదేని తప్పుడు రికార్డులు సృష్టించి భూమి కబ్జా చేశారని బాధిత మహిళ లక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత ఉన్నతాధికారుల ఆదేశాలతనో కబ్జాదారుల నుండి భూమిని స్వాధీనం చేసుకొని లక్ష్మమ్మ స్వాధీనం చేశారు. బాధిత మహిళ మండలంలోని నారిగానిపల్లె పంచాయితీ ఎర్రనేలపల్లె గ్రామానికి చెందిన లక్ష్మమ్మ భర్త వెంకటరమణరాజుకు 218/1సిలో 2.75 సెంట్లు భూమి కలదు. ఈ భూమిని అదే గ్రామానికి చెందిన సురేంద్రరాజు, వెంకటరమణరాజులకు కౌలుకు ఇచ్చారు. దీంతో వెంకటరమణరాజు మృతి చెందగా సురేంద్రరాజు కౌలు భూమిని దొంగపత్రాలు సృష్టించి పట్టా చేసుకొన్నట్లు తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో కలెక్టర్‌ను సంప్రదించారు. దీంతో స్పందించిన కలెక్టర్ తహశీల్దార్‌కు లక్ష్మమ్మభూమిని అప్పచెప్పాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో పోలీసులు, రెవెన్యూ రక్షణతో బాధిత మహిళకు భూమిని స్వాధీనంచేశారు.

## పశు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సుండుపల్లి, జనవరి24,ప్రభాతవార్త:



పశువులు, గొర్రెలు, మేకలు పెంపకం పట్ల జాగ్రత్త వహించాలని పశు సంవర్ధక శాఖ సుండుపల్లి సహాయ సంచాలకుడు డాక్టర్ విజయకుమార్ చూచించాడు. శుక్రవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మడితాడు గ్రామ పంచాయతీ లో నాయనివారి పల్లి గ్రామాలలో శుక్రవారం పశు ఆరోగ్య శిబిరాలు ఎర్పాటు చేసి 42 పశువులకు ప్రధమ చికిత్స, 13 గర్భకోశా సమస్య గల పశువులకు, 9 పశువులకు కుత్రిమ గర్భధారణ, 11 పశువులకు సూలు పరీక్ష, 43 పశువులకు 47 దూడలకు 740 గొర్రెలకు మేకలకు నట్టాలనివారణ మందులు, 650 గొర్రెలకు పారుదు వ్యాధికి వాక్సిన్ అందజేశారు. ఈ కార్యక్రమం లో డా కె. విజయ కుమార్ సహాయ సంచలకులు, డా రవి కుమార్ నారే రాయచోటి, సుండుపల్లి పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

## కన్నుల పండుగ వార్షికోత్సవ వేడుకలు

బద్వేలు, జనవరి 24, ప్రభాతవార్త



పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో వెలసివున్న శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి ఆలయ 20వ వార్షిక ఉత్సవాలను రెండవ రోజు ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం చండీ హోమము, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాయంకాలం శ్రీ దుర్గామాతకు పుష్పయాగం కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు.

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

సుండుపల్లి, జనవరి24,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ రవీందర్ నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లను పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం, భవిష్యత్తు తరాలకు అమ్మకావాలన్నా విషయాన్ని అందరం గుర్తిందాం బాలికలకు భరోసా అనె నినాదంతో బాలిక దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోండి

సిద్దవటం, జనవరి 23, ప్రభాతవార్త:



మండలంలోని భాకరాపేట గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. శిబిరాలకు వచ్చిన పాడి రైతులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా వెటర్నరీ వైద్యాధికారి డా.శివశంకర్ శుక్రవారం మాట్లాడుతూ పశు వ్యాధుల పట్ల అప్రమత్తత తప్పనిసరి అని దూడలు, గొర్రెలు, మేకల్లో నట్టల నివారణ చాలా ప్రధానమని తెలిపారు. పశువుల గర్భకోశ వ్యాధులను ఎప్పటికప్పుడు గుర్తించి స్థానిక పశువైద్యశాలకు వచ్చి చికిత్సలు చేయించుకోవాలని పశు ఆరోగ్య శిబిరాలకు పాడి ంరైతులు దాదాపు 30 మంది వచ్చి సలహాలు తీసుకున్నారన్నారు. ఈ ఆరోగ్య శిబిరాలు 30వ తేదీ వరకు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ వైద్య సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారిశాలలో విశేష పూజలు

బద్వేలు అర్బన్, జనవరి24, ప్రభాతవార్త:

శ్రీ వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ఆర్యవైశ్యవర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు,సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ ఆధ్వర్యంలో అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సాయంత్రం ఆర్యవైశ్య వర్తక సంఘం, వాసవిక్లబ్ అధ్యక్షులు సిద్దయ్య, వనితా క్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి మరియు కమిటి సభ్యుల సహకారంతో వాసవిమాల వేసినవారి సహకారంతో 51 మంది కన్యకల పూజ నిర్వహించారు. 5 మంది మహిళలకు దాతల సహకారంతో ఒడిబియ్యంసహకారం చేపట్టారు. వాసవిమాత అమ్మవారిని దర్శించుకునేందుకు విశేష సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు కమిటి సభ్యులు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తకసంఘం, వాసవి, వనితా, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.



## డ్రైవర్ల సేవలు అభినందనీయం



బద్వేలు అర్బన్, జనవరి24, ప్రభాతవార్త:

ఆర్టీసీ బస్సులలో సురక్షితమని అనేక సంవత్సరాల నుంచి లక్షలాది మంది ప్రయాణీకులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి సురక్షితంగా గమ్యం చేరడానికి ఆర్టీసీ డ్రైవర్స్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆర్టీసీ డిఎం నిరంజన్ అన్నారు. శుక్రవారం రోడ్డు భద్రతా మాసోత్సవాలలో బాగంగా డ్రైవర్స్‌డే పురస్కరించుకుని డ్యూటికి వెళ్లే డ్రైవర్లను ప్రయాణీకులను క్షేమంగా చేర్చినందుకు పలువురికి కృతజ్ఞతలు తెలుపుతూ పుష్పాలు అందజేసి డిఎం అభినందించారు. అనంతరం ఆర్టీసీ డిఎం నిరంజన్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని ప్రయాణీకులను పగలనకా, రాత్రనకా విధులు నిర్వహిస్తూ డ్రైవర్లు వారి వారి గమ్యాలకు సురక్షితంగా బస్సులను నడుపుతూ లక్షలాదిమందిని గమ్యస్తానాలకు చేరుస్తున్న డ్రైవర్ల సేవలను కొనియాడారు. ఆర్టీసీ అభివృద్ధి ప్రజలందరూ సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

## బదిలీలలో విద్యా సంవత్సరాన్ని ప్రామాణికంగా తీసుకోవాలి

బద్వేలు, జనవరి 24, ప్రభాత వార్త

త్వరలో జరగబోయే ఉపాధ్యాయుల బదిలీలలో విద్యా సంవత్సరాన్ని ప్రామాణికంగా తీసుకొని బదిలీలు జరపాలని డెమోక్రటిక్ పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు రవిశంకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక డెమొక్రటిక్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బదిలీలలో నూతన జిల్లాలు ఏర్పడడం వలన ఉపాధ్యాయులు సుదూర ప్రాంతాలకు వెళ్లారని ,కావున రాష్ట్రంలో ప్రతి ఉపాధ్యాయునికి న్యాయం జరగాలంటే కనిష్టంగా రెండు విద్యాసంవత్సరాలను ,గరిష్టంగా 8 విద్యా సంవత్సరము లు ప్రామాణికంగా తీసుకొని బదిలీల్లో అవకాశం కల్పించాలని కోరారు .వీలైతే జీరో సర్వీసును కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరారు.

## ఖాళీ పోస్టుల వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపరచాలి

వేంపల్లి, జనవరి 24, ప్రభాతవార్త :



జిల్లాలో ఖాళీగా ఉన్న ఎస్జీటీ ఉర్దూ పోస్టులు, సబ్జెక్టు వారీగా ఉర్దూ మీడియంకు సంబంధించిన ఎస్.ఏ. ఖాళీ పోస్టుల వివరాలను, కడప జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్(ఐటా) సభ్యులు మనవి చేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా నూతన విద్యాశాఖాధికారికి ఐట) కడప జిల్లా శాఖ తరపున వారు ఘన స్వాగతం పలికారు. అత్యంత సీనియర్ డైట్ లెక్చరర్ అయిన మీరు మా జిల్లాకు విద్యాశాఖాధికారిగా రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. మీ హయాంలో ప్రభుత్వ పాఠశాలలకు ఇంకా మెరుగైన వసతులు సమకూరుతాయని, ఉపాధ్యాయుల సమస్యలు తీరుతాయని గట్టిగా నమ్ముతున్నట్లు తెలిపారు. రాబోయే రెండు మూడు నెలల్లో ట్రాన్స్ఫర్లు జరిపి, తరువాత అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని, మన రాష్ట్రంలో ఉర్దూ రెండవ అధికార భాషగా ఉన్న విషయం అందరికీ తెలిసినదేనని ఉర్దూ పాఠశాలల తనిఖీ కోసము డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (డీ.I.ఉర్దూ రేంజ్) అత్యంత అవసరము అన్నారు. కావున ఎప్పటి నుండో ఖాళీగా ఉన్నటువంటి ఈ పోస్టును అర్హులైన వారితో భర్తీ చేయాలి కోరారు.

## పశు ఆరోగ్య వైద్యశిబిరం విజయవంతం

కలికిరి, జనవరి 23, ప్రభాతవార్త:



మండలంలోని మునోళ్లపంచాయతీ, పి.సంద్రవారిపల్లెలో శుక్రవారం కలికిరి పశువైద్యశాల సహాయ సంచాలకులు డా.కె.వెంకట మునినారాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య వైద్యశిబిరాలు విజయవంతం అయ్యాయి. ఈ శిబిరాలను మునోళ్లపంచాయతీ సర్పంచ్ శశికళ, సంద్రవారిపల్లె పంచాయతీ సర్పంచ్ జావీదాలు ప్రారంభించారు. ఈ శిబిరంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా.వెంకట మునినాయుడు, పశువైద్యఅధికారి గిరినాథ్‌రెడ్డిలు 310 పశువులకు అదే విధంగా 40 కేసులు గర్భకోశ చికిత్సలు, 800 గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్లు ఇలియాజ్, జి.ఆనంద్, వెటర్నరీ అసిస్టెంట్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

కలికిరి, జనవరి 23, ప్రభాతవార్త:



ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులు వేగవంతం చేయాలని ఎంపీడీవో భానుమూర్తిరావు, హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్‌రెడ్డిలు సూచించారు. కలికిరి పంచాయతీ మాదిగపల్లె లేఅవుట్‌లో ప్రభుత్వం 21 ఇళ్లను మంజూరు చేసింది. వాటిలో ఇప్పటికే 5 ఇళ్లు మాత్రమే పూర్తి కావడం జరిగింది. మిగిలిన ఇళ్లు వివిధ స్థాయిలో ఉన్నాయి. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ ఈనెలాఖరులోపు ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. మార్చి తరువాత ఇళ్లకు బిల్లులు రావన్నారు. వీటికి చెందిన మెటీరియల్ గోడౌన్‌లో సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇళ్ల నిర్మాణాలకు ఆర్థిక స్తోమత లేని వారికి వెలుగు ద్వారా రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఏఈ సూచించారు.

## ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కలికిరి, జనవరి 23, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేసేందుకు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉల్లాస్ కార్యక్రమాన్ని వాలంటీర్లు విజయవంతం చేయాలని ఎంపీడీవో భానుమూర్తిరావు, వెలుగు ఏపీఎం దేవసేనలు వాలంటీర్లు సూచించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉల్లాస్ కార్యక్రమంలో వాలంటీర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం దేవసేన మాట్లాడుతూ ప్రతి వాలంటీర్ ఈనెల 25 నుంచి 10 మంది నిరక్షరాస్యులకు చదువు చెప్పాలన్నారు. కలికిరి మండలంలో 45 సెంటర్లలో 45 మంది వాలంటీర్లను నియమించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరక్షరాస్యులకు చదువు చెప్పి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఎంపీడీవో భానుమూర్తిరావు మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వాలంటీర్లును ఎంపీడీవో కోరారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు శంకర్, బాబాసాహెబ్, వెంకటరమణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలని అవగాహన

వాల్మీకిపురం, జనవరి 24 ప్రభాతవార్త ః

బాల్యవివాహాలను అరికడుతూ బాలికలను చదివించుకుని రక్షించుకుందామని స్థానిక సీడీపీవో భారతి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాలికల మైనార్టీ గురుకుల పాఠశాలలో బాలికల సదస్సు నిర్వహించారు. బాలికలను ఉద్దేశించి సీడీపీవో మాట్లాడుతూ ప్రతి ఒకరూ బాలికలకు ఉన్న హక్కులు, చట్టాల గురించి అవగాహన చేసుకోవాలన్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు, లైంగిక వేధింపులు, పోషకాహారం, రక్తహీనత గురించి అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలో అంగన్వాడీల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటలక్ష్మి, ప్రిన్సిపాల్ నవమల్లిక, సూపర్వైజర్లు రోహిణి, అరుంధతి, అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

పులివెందుల, జనవరి 24, ప్రభాతవార్త :

పులివెందుల పట్టణం లోని నల్లపురెడ్డి పల్లెకు వెళ్లే మార్గంలో ఉన్న నీటి కాలువలో ఓ వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెంది కనిపించాడు. వివరాల్లోకెళ్తే పట్టణంలోని దర్గా వీధికి చెందిన పకీరప్ప (90) అనే వృద్ధుడి మృతదేహం పాచిపోయి కాలువ వద్ద పడి ఉంది. ఈ సందర్భంగా అటుగా వెళ్లిన స్థానికులు ఈ విషయాన్ని పలువురికి తెలియజేయడంతో ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలిసింది. ఈ మేరకు కుటుంబ సభ్యులు ఘటన ప్రదేశానికి చేరుకొని పక్కీరప్పను గుర్తు పట్టారు. విషయం తెలుసుకున్న విలేకరులు ఘటన ప్రదేశానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు ఆరా తీయగా శనివారం రోజు ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడని తిరిగి ఇంటికి రాలేదని ఈ విషయమై లింగాల పోలీస్ స్టేషన్ లో కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. కాగా వృద్ధుడు మృతి చెందిన ప్రదేశంలో నీరు పెద్దగా లేకపోవడం, ఈ ప్రాంతంలో బట్టలు శుభ్రం చేసేవారు గేదెలను మేపుకునేవారు నిత్యం సంచరిస్తూ ఉంటారు. అయితే శనివారం నుంచి ఇతను వారికి కనిపించలేదా అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ వృద్ధుడు మృతి విషయమై హత్యనా లేక ఆత్మహత్యనా లేదా ప్రమాదదవశాత్తు జరిగిందా అని పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. పోలీసులు బహిర్భూమికి వెళ్లి జారి పడి మృతి చెంది ఉంటాడని తెలపడం అక్కడ నీరు కూడా పెద్దగా లేకపోవడం చూస్తే అనుమానాలకు తావిస్తోంది. పులివెందులకు సంబంధించిన వ్యక్తి విషయమై లింగాల పోలీస్ స్టేషన్ లో ఎందుకు ఫిర్యాదు చేయాల్సి వచ్చింది అనేదానిపైన కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ప్రభుత్వ బాలుర వసతి గృహం పరిశీలించిన సీనియర్ సివిల్ జడ్జీ

కడప లీగల్, జనవరి 23, ప్రభాతవార్త:

ప్రభుత్వ బాలుర వసతి గృహం మరియు ప్రభుత్వ పరిశీలన గృహాన్ని హాస్టల్‌ను సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబా ఫకృద్దీన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అందుతున్న భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయ సేవా ధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవల పథకం 2024 గురించి వివరించారు. లీగల్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100, ఛైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098ను వినియోగించుకోవాలన్నారు. విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించాలని విద్యార్థులకు సూచనలు సలహాలు చేశారు. చట్టాల గురించి తెలిపి వినియోగించుకోవాలన్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహం మరియు ప్రభుత్వ పరిశీలన గృహం సూపరింటెండెంట్ వీరయ్య, వైద్యాధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతను పాటించండి

రైల్వేకోడూరు జనవరి 24 ప్రభాత వార్త:



శుక్రవారం పట్టణంలోని సాయి డిగ్రీ కళాశాల రహదారి భద్రతా ప్రచారంపై విద్యార్థినీ విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరు సిఐ హేమ సుందర్ రావు మాట్లాడుతూ జాతీయ రహదారి మాసోత్సవాలను నిర్వహిస్తున్నామని, అందులో సడక్ సురక్ష అభయాన్ కార్యక్రమంలో ప్రతి ఒక విద్యార్థినీ విద్యార్థులు వాహనాలను నడిపే ముందు జాగ్రత్తలను పాటించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఇందులో రాజంపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు భద్రతను పాటించి ,తప్పక వాహనాలను నడిపే ముందు హెల్మెట్, సంబంధిత వాహన పత్రాలను ఉంచుకోవాలని ఆయన తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలను తెచ్చుకోవద్దని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య, డైరెక్టర్ శ్రీనివాసులు తోపాటు రైల్వేకోడూరు ఎస్సై నవీన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పౌరసరఫరాల గోడౌన్లు మూసివేత

రాజంపేట అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త



హమాలీలకు పెంచిన కూలి రేట్లు తక్షణమే అమలకు జీవో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కూలీలు ఆందోళనకు దిగడంతో జిల్లా వ్యాప్తంగా సివిల్ సప్లయ్ గోడౌన్లు మూత పడ్డాయి. రాజంపేటలో కూడా కార్మికులు శుక్రవారం గోడౌన్ల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంపుదల13 నెలలుగా గత జగన్ ప్రభుత్వం, ప్రస్తుత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం మూలంగానే గోడౌన్స్ మూసివేసి బంద్ చేయాల్సి పరిస్థితి నెలకొన్నదని ఎఐటియుసి పట్టణ కార్యదర్శి ఈ. సికిందర్ తెలిపారు. ఈ సందర్భంగ సికిందర్ మాట్లాడుతూ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కూలి రేట్లు పెంచాల్సి ఉండగా కూలి రేట్ల కోసం ఆందోళనలు ఒప్పుకున్న కూలి రేట్లు జీవోల కోసం ఆందోళన చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరం అన్నారు. ఒప్పుకున్న రేట్లు జీవోను తక్షణమే విడుదల చేసి కూలీ రేట్లఅరియర్స్ తో సహా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జమాల్, సివిల్ సప్లయ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సూరి, కార్యదర్శి రాఘవేంద్ర, నాయకులు ప్రసాద్, కోదండం, చౌడయ్య, ఈశ్వర, రామాంజనేయులు, వెంకటేష్, గంగన్న, వీరన్న, కోమటి, శీను తదితరులు పాల్గొన్నారు.

## సివిల్‌సప్లై హమాలీలకు కూలీల రేట్లు పెంచాలి

మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :

జిల్లా వ్యాప్తంగా సివిల్‌సప్లై గౌడౌన్‌లలో పనిచేసే హమాలీలకు కూలీరెట్లు పెంచాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. శుక్రవారం నీరుగట్టువారిపల్లె మార్కెట్‌యార్డులో ఉన్న సివిల్‌సప్లై గౌడౌన్‌ను సిఐటియు ఆధ్వర్యంలో బంద్ చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్‌సప్లై కార్పొరేషన్ పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒక్కసారి హమాలీలకు కూలిరేట్లు పెంచాల్సి ఉందన్నారు. కూలిరేట్లు జీఓల కోసం ఆందోళన కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం భాదాకరన్నారు. ఇకనైనా సంబంధిత శాఖామంత్రి స్పందించి కూలీరేట్లు పెంపుదలపై జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవ, నరసింహులు, తిరుమల, అయూబ్, నరసింహులు, కుమార్, రామాంజనేయులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా నియమాలు పాటించాలి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 24, ప్రభాతవార్త :

రోడ్డుభద్రత పాటిస్తే సురక్షిత ప్రయాణాలు జరుగుతాయని ఆర్టీవో మురళీధరన్ సూచించారు. శుక్రవారం స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణీతిరుమలదేవి డిగ్రీ కళాశాలలో 36వ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఆర్టీవో మురళీధరన్ మరియు ఎం.వి.ఐలు రవీంద్ర నాయక్, హేమ కుమార్, ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ ఎం భాస్కర్ లు అతిథులుగా వచ్చి ట్రాఫిక్ నిబంధనలు మరియు నిబంధనలు పాటించకపోవడం వల్ల కలిగే నష్టాలు, ప్రాణ నష్టం వీటన్నింటినీ గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఎక్కువగా టూవీలర్ వాడేటువంటి వారు ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి అనేటువంటి విషయాల గురించి వివరంగా అందరూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, కరస్పాండెంట్ తరుణేందు శేఖర్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యలు చెప్పండి, పరిష్కారం పొందండి

రైల్వే కోడూరు జనవరి 24 ప్రభాతవార్త



రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజా సమస్యలను తన దృష్టికి తెస్తే తక్షణమే స్పందించి పరిష్కరిస్తానని రైల్వేకోడూరు శాసనసభ్యులు విప్ అరవ శ్రీధర్ అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలంలోని రాజా నగర్ వద్ద ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు తోను , కార్యకర్తలతోనూ ముఖాముఖి సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు కార్యకర్తలకు అండగా ఉండి ప్రజా సమస్యల పట్ల అధికారులతో చర్చించి అందరికీ అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానని విప్ అరవ శ్రీధర్ అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ప్రత్యేక కార్యక్రమాలను, అందరితో ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహించి ప్రజా సమస్యల పట్ల స్పందించి అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు నియమాలను పాటించాలి



మదనపల్లెక్రైం, జనవరి 24 ప్రభాతవార్త :

వాహనదారులు రోడ్డు నియమాలను పాటిస్తూ వాహనాలు నడపాలని మదనపల్లె డిఎస్పీ కొండయ్యానాయుడు తెలిపారు. శుక్రవారం రోడ్డు భద్రత మాసోత్సవాలో భాగంగా నిర్వహించిన ర్యాలీని డిఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తమకు సహకరించాలన్నారు. వాహనం నడిపే సమయంలో వారి కుటుంబసభ్యులను గుర్తించుకోవాలని సూచించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపటం, ఓవర్‌లోడుతో వెళ్లటం చాలా ప్రమాదకరమైనవన్నారు. అనంతరం స్కూల్ విద్యార్థులు, పోలీసులు నిర్వహించిన ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రారంభమై సిటిఎం రోడ్డు, టౌన్‌బ్యాంక్ సర్కిల్, బెంగళూరు బస్టాండ్, మల్లికార్జున సర్కిల్ మీదుగా సాగింది. కార్యక్రమంలో సిఐలు ఎరిసావల్లీ, రామచంద్ర, కళావెంకటరమణ, రమేష్, ఎస్ఐలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నిందితుడు అరెస్ట్

మదనపల్లెక్రైం, జనవరి 24 ప్రభాతవార్త :

ఫోక్సో కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు రెండవ పట్టణ ఎస్ఐలు రహీముల్లా, గాయత్రిలు తెలిపారు. గుర్రంకొండ మండలం అమిలేపల్లెకు చెందిన చరణ్‌తేజ (19), పట్టణంలోని రెడ్డెప్పనాయుడు కాలనీలో నివాసం వుంటూ విద్యాభ్యాసం కొనసాగిస్తున్నాడు. చరణ్‌తేజ ఈనెల 9 వతేది పట్టణంలోని గొల్లపల్లెలో నివాసం వుండూ మైనర్ బాలికను ప్రేమపేరుతో తీసుకెళ్లిపోయాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు డిఎస్పీ కొండయ్యానాయుడు, సిఐ రామచంద్రల ఆదేశం మేరకు ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు చరణ్‌తేజను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతన్ని రిమాండ్‌కు తరలించారు.

## వసతి గృహాలు ఆకస్మిక తనిఖీ

గాలివీడు, జనవరి 24(ప్రభాతవార్త):



మండలంలోని నూలివీడు, గాలివీడు ఎస్సీ బాలుర వసతిగృహాలను అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సాధికార అధికారి ఎన్.జయప్రకాష్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన వసతిగృహంలోని వంటశాల, తాగునీరు, రికార్డులను పరిశీలించారు. భోజనం మెనూ, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి మార్కులతో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థులకు మంచి ఆహారం, వసతి, తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని వార్డెన్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు రవీంద్రనాయక్, రవీంద్రబాబు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల్లో 2.0పై సమీక్ష

గాలివీడు, జనవరి 24(ప్రభాతవార్త):



గృహ నిర్మాణ శాఖలో సొంతింటి సాకారం కోసం పీఎం ఆవాస్ యోజన(పీఎంఏవై) కింద ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన 2.0 వర్షన్‌కు విశేష స్పందన లభిస్తోంది. ఇందులో భాగంగా నిరుపేదలైన వారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గృహాలు పొందేందుకు ప్రభుత్వం చర్యలు సులభతరం చేసిందని ఎంపీడీఓ జవహర్‌బాబు తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ ఏఈ రమేష్‌నాయక్, ఉపాధి హామీ ఏపీఓలు, గ్రామ సచివాలయాల సిబ్బందితో జరిగిన సమీక్ష సమావేశంలో పేదవాడి సొంతింటి కల నిజం చేయడానికి పీఎంఏవై- ఎన్‌టీఆర్ నగర్ కొత్త విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టడం జరిగింది. దీని ద్వారా అర్హత కలిగిన లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయోజనం పొందవచ్చునని అన్నారు. పీఎంఏవై- ఎన్‌టీఆర్ నగర్ కింద రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖలో 2.0 వెర్షన్ ప్రవేశపెట్టిందని, సచివాలయంలోని ఇంజనీర్ అసిస్టెంట్ల సహకారంతో ఈ పాటికే దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల నుంచి సుమారు 2500 పైగా దరఖాస్తులు వచ్చాయని వీరందరూ ఆయా గ్రామ సచివాలయాలకు వెళ్లి ఆదాయ, కుల, ఇంటి నివాస స్థలం సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గతంలో మంజూరైన పక్కా గృహాల నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నట్లయితే లబ్దిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని బిల్లులు కూడా త్వరగా మంజూరవుతాయని సిబ్బంది కూడా నిర్మాణాలు పూర్తి చేయుటకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు.

## ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

రైల్వేకోడూరు జనవరి 24 ప్రభాత వార్త:




పట్టణంలోని హెచ్ఎంఎంహై స్కూల్‌లోని కరస్పాండెంట్ కెఎం దేవ సుందరం ఆధ్వర్యంలో జాతీయ బాలికాదినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ సౌభాగ్యమ్మ ముఖ్య అతిథిగా విచ్చేసి బాలికల యొక్క విద్యా ప్రాముఖ్యతను వివరించారు. అదేవిధంగా ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానం అధిరోహించాలని, బాలికల సంరక్షణ గురించి తెలియజేశారు. ఏసీ డిపిఓ సరళాదేవి బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని 18 సంవత్సరాలు దాటిన తర్వాత వివాహాలు చేయాలని సూచించారు. గ్లోబల్ ట్రస్ట్ చైర్మన్ ప్రార్ధసారథి మాట్లాడుతూ టోల్ ఫ్రీ నెంబర్ అయిన 112, 1098 గురించి విద్యార్థునులకు తెలియజేశారు. కరస్పాండెంట్ దేవ సుందరం మాట్లాడుతూ బాలికలందరూ సాంకేతికంగా, స్వయం ప్రతిపత్తితో ఎదగాలని సూచించారు. తదానంతరం బాలికల విద్యా, బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేస్తామని అధికారులు సూపర్వైజర్లు అంగన్వాడి కార్యకర్తలు, బాలికల చేత ప్రతిజ్ఞ చేయించడం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రవళిక సుబ్బలక్ష్మి యశోద, వెంకటమ్మ టీచర్లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి హరిశర్మ మాట్లాడుతూ ఇటీవల మున్సిపల్ కార్మికులు 17రోజులు సమ్మె చేసిన సందర్భంలో ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి హామీలు, జీఓలు ఇచ్చిందన్నారు. అయితే ఇప్పటి వరకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. అనంతరం కార్మికుల సమస్యలపై కమీషనర్ ప్రమీళకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, క్రిష్ణమూర్తి, చలపతి, సాంబశివ, రామక్రిష్ణ, రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సంబేపల్లి తాసిల్దారుగా సుబ్రమణ్యంరెడ్డీ

సంబేపల్లి : జనవరి 24 ప్రభాత వార్త

మండల తాసిల్దారుగా ఎంవీ . సుబ్రమణ్యం రెడ్డీ శుక్రవారము భాద్యతలు స్వీకరించారు. ఇందులో బాగంగా నూతనముగా భాద్యతలు చేపట్టిన ఎమ్మార్వోకు పలువురు అభినందనలు తెలిపారు.

## భారతరత్న కర్పూరీ ఠాకూర్ జయంతి వేడుకలు



బద్వేల్ అర్బన్ జనవరి 24 ప్రభాతవార్త :
పట్టణ అభివృద్ధి సొసైటీ కార్యాలయంలో మహనీయుల ఆశయాల సాధన కమిటీ, బద్వేలు పట్టణ అభివృద్ధి సొసైటీ సంయుక్త ఆధ్వర్యాన భారతరత్న కర్పూరి ఠాకూర్ జయంతి వేడుక ఘనంగా నిర్వహించారు. ముందుగా ఠా కూర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మ హనీయుల ఆశయాల సాధన కమిటీ, జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి గురుమూర్తి మాట్లాడుతూ కర్పూరి ఠాకూర్ పేద నాయీబ్రా హ్మణ కుటుంబంలో బీహార్ రాష్ట్రంలోని సమిస్తీపూర్ జిల్లా, ఫితౌంజియా గ్రా మంలో జన్మించి, విద్యార్థిగా ఆలిండియా విద్యార్థి ఫెడరేషన్ ద్వారా కా ర్యక్రమాల్లో పాల్గొంటూ, స్వాతంత్య్ర ఉద్యమంలో, క్విట్ ఇండియా ఉద్యమా ల్లో పాల్గొని జైలుకు వెళ్లారు. అనంతరం బద్వేల్ పట్టణ అభివృద్ధి సొసైటీ అధ్యక్షులు నానాబాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1970,1972లో రెండుసార్లు ముఖ్యమంత్రిగా పంటలు పండని భూములకు పన్నులు రద్దుచేసి రైతు లకు మేలుచేశారు. బిజెపి ప్రభుత్వం ఆయనకు "భారతరత్న "బిరుదును ప్రక టించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు యస్. ఎ సత్తార్, కె.బి రసూల్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్. అన్వర్ బాష,జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు వేణుగోపాల్ యాదవ్, బలిజ సంక్షేమ సం ఘం నాయకులు వెంగయ్య, రజక సంఘం నాయకులు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

యర్రగుంట్ల జనవరి 24 ప్రభాతవార్త
యర్రగుంట్ల మండల పరిధిలోని చిలంకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఎదురుగా రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని ఓ వ్యక్తి ఈరోజు దుర్మరణం చెందాడు. విషయం తెలు సుకున్న వెంటనే ఎర్రగుంట్ల పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ విషయంపై సిసిఫుటేజ్ కోసం పోలీసులు అన్వేషణ చేపట్టారు.

## రేపు జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ సైనికుల కుటుంబాలు పాల్గొనాలి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త :
ఈనెల 26న జరుగబోవు 76వ గణతంత్ర దినోత్సవము సందర్భంగా సైనికులు, మాజీ సైనికులు, వీరనారీమణులు వారి కుటుంబ సభ్యులు జండా వందన కార్యక్రమములో పాల్గొనాలని ప్రొద్దుటూరు సైనిక సంఘం అధ్యక్షుడు నేట్ల బాల వీరారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ప్రతి సంవత్సరము మాదిరిగానే ఈ సంవత్సరము కూడ ప్రొద్దుటూరు మున్సిపల్ హైస్కూల్ గ్రౌండు నందు డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ తరుపున జం డా వందన కార్యక్రమము నిర్వహిస్తున్నాము కావున అందరు ఉదయము 7.30 గంటలకు మున్సిపల్ హైస్కూల్ గ్రౌండుకు చేరుకొని కార్యక్రమము విజయవంతము చేయవలసిందిగా కోరారు.

## అందరూ ఈకే వైసీ చేయించుకోవాలి



యర్రగుంట్ల జనవరి 24 ప్రభాతవార్త
మండలంలోని ఇల్లూరు గ్రామం, చిన్నాదండ్లూరు గ్రామలలో రబీ పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు. వరి పొలాల్ని దాదాపు 850 ఎకర ములలో సాగు చేశారు. సహాయ సంచాలకులు ఏ.వి. నరసింహారెడ్డి గారు మరియు మండల వ్యవసాయ అధికారి ఎన్. శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. సహాయ సంచాలకులు ఏ.వి. నరసింహారెడ్డి మాట్లాడుతూ వరి పొలాలు వా తావరణ పరిస్థితులు మరియు జింకు ధాతు లోపం వలన పంట ఎదుగుదలు కూడా తక్కువగా ఉండడం గమనించడం జరిగినది నివారణ కోసం జింక్ సల్ఫేట్ 33 ( చిలేటెడ్ )జింక్ ను 1 గ్రామ్ / లీటర్ నీటికి మరియు 19.19.19. ఎరువును 5 గ్రాములు/ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవా లని తెలియజేశారు. నాటిన 30 రోజుల వరకు 2 సెంటీమీటర్ల లోతులలో నీటిని ఉంచుకోవాలని తెలియజేశారు. 30 రోజుల తర్వాత 5 సెంటీమీటర్లతో వరకు నీటిని నిలువ ఉంచుకోవాలని తెలియజేశారు. మట్టి పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించుకోవాలని తెలియజేశారు. రబీ పంటలైన శనగ, మి నుము, నువ్వులు, వరి, పెసర, మొదలైన పంటలు పంట నమోదు చేయించు కున్న రవి పంటలను రైతులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియజేశా రు. ఈ కార్యక్రమా నందు ఇల్లూరు మరియు చిన్నదండ్లూరు గ్రామ రైతులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకుడు పాల్గొనడం జరిగినది.

## రాయలసీమ సాహిత్యం సదస్సుకు ఆహ్వానం

ఒంటిమిట్ట జనవరి 24 ప్రభాతవార్త:



వచ్చే నెల 9వతేదీన కడపలో జరిగే రాయలసీమ సాహి త్య సదస్సుకు రావాలంటు తనకు ఆహ్వానం ఆందినట్లు పో తన సాహిత్య పీఠం ఆద్యక్షుడు డాక్టర్ పసుపులేటి శంకర్ తె లిపారు. ఫిబ్రవరి 8నుండి 9వతేదీవరకు కడప నగరంలోని ఇండియన్ మెడికల్ ఆసోషియేషన్ భవనంనందుసదస్సు జరుగును,ఈ కార్య క్రమనికి తనతో పాటు పోతన సాహిత్య ఫీఠం కార్యదర్శి ముమ్మడి నారా యణరెడ్డికి కూడా ఆహ్యానం ఆందినట్లు తెలిపారు.ఈ సదస్సులో ఎపి శాసన సభ ఓఎస్డి టు గవర్నమె ంట్ విప్ డాక్టర్ ఏం. ప్రబాకర్ విచ్చేయుచున్నర న్నారు. ఈ సదస్సులో తిరుపతికి చెందిన ప్రమ్ఖ ఆవదాని ఆమూదాల ము రళీ వస్తున్నరన్నారు.

## లేని కులాలకు మద్యం షాపులు కేటాయించారు

ఒంటిమిట్ట జనవరి24 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ 15 ప్రకారం గీతకుల కార్మికులకు గీత కులాల వారికి 335 మద్యం షాపులను కూటా యించగా ఆందులో కడప జిల్లాకు 14 షాపుల ను కేటాయించిదన్నారు. కాగా కడపజిల్లాలో ఆ సలు లేనిగౌడ్, గౌడ,గౌండ్లకులాల వారికి 6 కేటాయించారు. ఈడిగ సంఘం నాయకుల ఆభ్యంతర్యాలను పక్కన పెట్టారని రాష్ట్ర కల్లుగీత కార్మికుల సహా కారఆర్థిక సంస్ద మాజీ డైరక్టర్, ఉమ్మడి కడప జిల్లా ఈడిగ ఆసోషియేషన్ గౌరవాద్యక్షులు కోమరా వెంకటసరసయ్య శుక్రవారం తెలిపారు. కడప జిల్లా లో లేనికులాల వారికి 6 షాపులను కేటాయిస్తూ ఆదికారులు ఎకపక్షంగా నిర్ణ యం తీసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ రోజు జరిగిన సమావేశం లో కలెక్టర్‌కు ఈ విషయమై ముఖాముఖి ఫిర్యాదు చేసినా ఆదికారులు స్పం దించికపోవడం చాలా బాదాకర విషయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఈ డగ సంఘం నాయకులు రేవిళ్ళ బాలమునెయ్య

## బాలికల సంరక్షణ మన అందరి బాధ్యత

పీలేరు జనవరి 24 ప్రభాతవార్త ః
బాలికల సంరక్షణ మన అందరి బాధ్యత అని పీలేరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సి డిపిఓ సి. రాజమ్మ తెలిపారు. శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాల యంలో జాతీయ బాలికా దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సం దర్భంగా రాజమ్మ మాట్లాడుతూ ఆడబిడ్డలకు జన్మనివ్వాలని, వారు స్వేచ్ఛగా విద్యను అభ్యసించడానికి తల్లిదండ్రులు ప్రోత్సాహం ఇవ్వాలని అన్నారు. అలాగే సమాజంలో ఆడబిడ్డలు పురుషులతో సమానంగా ఎదిగేలా ప్రతి ఒక్క రూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు ఎన్ పి. స్వరూప, పి. స్వర్ణ, ఎం. ఉమ, కె. అక్కయ్య, అంగన్వాడీ కార్యక ర్తలు పాల్గొన్నారు. అలాగే స్థానిక చిత్తూరు రోడ్డులోని డాక్టర్ బి.ఆర్. అం బేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకులంలోనూ జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమాన్ని పట్టహాసంగా నిర్వహించారు. బాలిక సంరక్షణ చట్టాల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, సీడీ పీఓ, సూపెర్వైసర్స్, ఉపాధ్యాయుల, ఆరోగ్య సిబ్బంది హాజరై బాలికల సంర క్షణ పట్ల అంకితభావంతో పనిచేస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు.



## సచివాలయాల ఆకస్మిక తనిఖీ



అట్లూరు జనవరి 24 ప్రభాత వార్త :
మండలంలోని ముత్తుకూరు, మాడపూర్, కుంభగిరి తదితర సచివాలయాల ను, ఆరోగ్య కేంద్రాలను, సిసి రోడ్ల లను అట్లూరు ఎంపీడీవో భాస్కర్ బాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పలు ప్రభుత్వ పాఠశాలలోని వంటశాలను, త్రాగునీరు, మధ్యాహ్న భోజనం స్వయంగా తిని రుచి చూసి సం తోషం వ్యక్తం చేశారు. భోజనం, మెనూ, పారిశుద్ధం సౌకర్యాల పై విద్యార్థు లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కష్టపడి చదివి మంచి మార్కులతో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. విద్యార్థులకు మంచి నాణ్యమైన ఆహారం అందే విధంగా చూడాలని ఉపాధ్యా యులను ఆదేశించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఈఓఆర్డి శివ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతం కోసం కృషి



కడప కార్పొరేషన్ జనవరి 24 ప్రభాతవార్త:
జిల్లాలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని కేంద్ర పథకాల కమి టీ కన్వీనర్ సింగారెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం కడప నగరం బి జెపి పార్టీ కార్యాలయంలో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ పార్టీని బలోపేతం చేసేందుకు 26 జిల్లాల్లో బిజెపి అధ్య క్షులను నియమించడం జరిగిందన్నారు. అందులో భాగంగా కడప జి ల్లా అధ్యక్షుడుగా జింగిటి వెంకటసుబ్బారెడ్డిని నియమించడం నియమించినట్లు చెప్పారు. వారి ద్వారా జిల్లా అభివృద్ధి దిశగా పనిచేయస్తామని. రాష్ట్రంలో బిజె పి అధికారంలోకి రావడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమర్నాథ్ రెడ్డి, కళ్యాణ్, లక్ష్మణరావు బత్తల పవన్ కుమార్, ప్రవీణ్, సురేంద్ర, శ్రీకాంత్, పద్మ పాల్గొన్నారు.

## క్రీడా నిధులను అందిస్తాం



కడప కార్పొరేషన్ జనవరి 24 ప్రభాతవార్త:
జిల్లాకు రావలసిన క్రీడా నిధుకోసం ప్రయత్నిస్తామని జిల్లా విద్యాశాఖ అధి కారి శంషుద్దీన్ పేర్కొన్నారు. శుక్రవారం కడప నూతన జిల్లా విద్యాశాఖ అధికారి శంషుద్దీన్ ను జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సన్మానించారు. డిఈఓ కలిసిన వారిలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి అరుణకుమారి, శివ శంకర్ రెడ్డి ప్రవీణ్ కిరణ్,రెడ్డయ్య, రాయుడు, రామచంద్ర, మహబూబ్ బాషా ఏజాస్ అహ్మద్, అగ్గి రప్ప ఉన్నారు.

## ఎటిఎం మోడల్స్‌ను సందర్శించిన రైతులు

రామాపురం, జనవరి 24, ప్రభాతవార్త



మండలంలోని ప్రకృతి వ్యవసాయ ఉత్తమ రైతు మోపూరి శ్రీనాథ్‌రెడ్డి ఆవలం భించే ప్రకృతి వ్యవసాయ విధానాలను క్షేత్రస్థాయిలో చూసి నేర్చుకోనుటకై మ దన పల్లి, పీలేరు, కలికిరి నుండి 70మంది రైతులు శుక్రవారం రామాపురం సందర్శించారు. క్షేత్రస్థాయిలో 5అంచెల నమూనాలో ఉన్న పంటల సరళిని, మామిడిలో ప్రధాన అంతరపంట వేరుశనగ అందులో ఉన్న పలు పంటల సరళి, ముఖ్యంగా ఎటిఎం(ఎనీ టైం మనీ) మోడల్ ని అత్యుత్సాహంగా చూసి వాటి నుండి లాభాలను మరియు వ్యవసాయ విధానాలను శ్రీనాథ్ రెడ్డి వ్యవ సాయానికి వెన్నుముక గా ఉన్న వారి తండ్రి, భార్య మాధావిలతో పలు రకాల వివరాలను ఉత్సాహంగా తెలుసుకోవడంలో పాల్గొన్నారు. రైతులను ఉద్యేసించి శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ఎప్పటికీ నలుగురికి నోటికి ముద్దను అందించి కడుపును నింపడం కేవలం రైతు నుండి మాత్రమే సాధ్యం ఆ ముద్ద ప్రకృతి వ్యవసాయములో వ్యవసాయం చేసి అందించే శక్తి,వ్యక్తి కేవలం రైతే, అందుకే రైతే అసలైన రాజు అని రైతులను ఉద్యేసించి హితవు పలికారు.

## చలో పార్లమెంట్‌ను విజయవంతం చేయండి

పీలేరు జనవరి 24 ప్రభాతవార్త ః



రవాణా వ్యవస్థను కార్పొరేట్లకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ఏపీఎస్ఆర్టీసీ ఎస్.డబ్ల్యూ.ఎఫ్ నాయకులు అన్నారు. శుక్రవారం పీలేరు ఆర్టీసీ డిపో కార్యాలయం ముందు వారు ఎస్.డబ్ల్యూ.ఎఫ్ ఆధ్వ ర్యంలో గెట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ 2029 నాటికి అన్నీ ప్రైవేటు విద్యుత్ బస్సులే ఉంటాయని, ఆర్టీసి ఉద్యోగుల ఉద్యోగాలకు భద్రత ఉండదని, అంతేకాకుండా ప్రయాణ ఛార్జీల భా రం సామాన్యులపై పడే అవకాశాలు ఉన్నాయన్న ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్.డబ్ల్యూ.ఎఫ్ జోనల్ సెక్రెటరీ సి. భాస్కర్, పీలేరు డిపో అధ్యక్షులు కెసిఎస్ రెడ్డి, డిపో కార్యదర్శి హెచ్.ఎం. బాబు, డిపో కమిటీ సభ్యు లు ఎంసి శేఖర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధి కోసమే అక్రమ కట్టడాన్ని అధికారులు కూల్చివేశారు

రామాపురం: జనవరి 24, ప్రభాతవార్త
మండలంలోని చిట్లూరు పంచాయతీ చెరువు ముందర పల్లెలో పాఠశాల సముదాయంలో ఉన్న ఆక్రమ కట్టడాన్ని పాఠశాల గ్రామ అభివృద్ధి కోసమే గు రువారం అధికారులు కూల్చివేశారని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెంకటరమణ మండలం టిడిపి నాయకులు గాలివీటి సురేందర్ రెడ్డి. నాగిరెడ్డి దేవదర్శన్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం రామాపురంలో విలేకరు లతో వారు మాట్లాడుతూ చెరువుముందర పల్లెలో పాఠశాల ఆక్రమించుకొని అ క్రమంగా ఇల్లు కడితే దాన్ని అధికారులు కూల్చివేయగా, స్థలాన్ని దానం చేశా డని గొప్పలు చెప్పుకోవడమే కాక ఆ పాఠశాలలో ఒక ప్రైవేటు వ్యక్తి ఇల్లు క ట్టుకొని సంసారం చేస్తుండగా ఎందుకు అడ్డుకోలేకపోయాడు అది కూడా ప్రజల కు తెలియజేయాలన్నారు. ఇటీవల కాలంలో భవిష్య రిత్య గ్రామ అభివృద్ధి కోసం పాఠశాలలో విద్యార్థు కోసం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా అక్కడ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో కలెక్టర్ ఆ పాఠ శాలలో అక్రమ కట్టడాన్ని తొలగించాలని మండల అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో అది తొలగించారు. గతంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రహరీ గోడ భవనం వెంకట రామిరెడ్డి కడితే దాని బిల్లును మీరు మార్చుకోలేదా. చిట్లూరు గ్రామ పొలం సర్వేనెంబర్ 1024 లో ప్రభుత్వ భూమికి సంబంధించి ఆక్రమించాలని గ్రామ సర్వేయర్ పైన దాడి చేసి స్కెచ్ లాక్కోవడం లేదా. మీకు అనుకూలం గా లేదని వ్యక్తిగత కక్షలతో ఏకిలపల్లి కదిరి రవికుమార్‌పైన దండు వెంకట



రమణ పైన అక్రమ కేసులు బనాయించి అర్ధరాత్రి పూట పోలీసులు చేత చిత్రహిం సలు పెట్టించింది మీరు కాదా. చిన్న వాయిస్ మెసేజ్ కోసం పోశాల బాలాజీ పోశాల మల్లికార్జునల పైన ఎఫ్ఐఆర్ లేకుండా పోలీస్ స్టేషన్లో పెట్టి పోలీసులతో కొట్టించింది మీరు కాదా. అభివృద్ధి అని చెప్పి పక్కా గృహాల పైన కట్టకుండానే హౌసింగ్ బిల్లులు మార్చుకోలేదా. ఇలాంటివన్నీ గతంలో మీరే దౌర్జన్యాలు చేసి ఇప్పుడు మాట్లాడడం తగదన్నారు. కూటమి ప్రభుత్వం పరిగె డుతుంటే మీరు వ్యక్తిగత సవాలు చేస్తూ మంత్రిపైనా ఆరోపణ చేయడం మానుకొని గ్రామాల అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు కార్యదర్శి తుమ్మల ఓబులేసు. తెలుగు యువత జనరల్ సెక్రెటరీ మల్లికార్జున. కదిరి రవికుమార్. దండు మల్లికార్జున పాల్గొన్నారు.

## జాతీయ బాలిక దినోత్సవం

పుల్లంపేట :జనవరి24 ( ప్రభాతవార్త)



మండల కేంద్రంలో జాతీయ బాలకా దినోత్సవాన్ని ఘనంగా శుక్రవారం శ్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పుల్లంపేట ఎంపియుపి స్కూల్లో నిర్వహించడం జరిగింది అన్నారు. 1966సంవత్సరం జనవరి 24వ తేదీన ఇందిరా గాంధీ మొదటిసారిగా ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతోబాలకా దినోత్సవం నిర్వహించ డం జరుగుతుందని నిర్వాహకురాలు అంగన్వాడీ కార్యకర్త ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలకుబాల్య వివాహాలపై అవగాహన కల్పించడం జరిగింది అ న్నారు. బేటి బచావో బేటి పడావో గురించి కూడా తెలియజెప్పడం జరిగింద న్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చల్లా రాజన్నకు ఘన సన్మానం

ప్రొద్దుటూరు జనవరి 24 ప్రభాతవార్త



పట్టణంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిస్తున్న త్యాగ రాజస్వామి ఆరాధనోత్సవాల సందర్భంగా ప్రొద్దుటూరు టిడిపి బిసి నాయకులు, కృష్ణాలయ ఛైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్‌ను ఘనంగా సన్మానించారు. గత మూడు రోజులుగా ప్రొద్దుటూరు పట్టణంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పాల్గొన్న 1200 మంది భక్తులకు చల్లా రాజగోపాల్ యాదవ్ అన్న ప్రసాదాన్ని వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం స భ్యులు వీరయ్య, వీర శేఖర్, జె వెంకటేష్, చిన్న, వెంకట్, ఎస్.పవన్, ప్రసా ద్, మోరగుడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం తప్పనిసరి



ప్రొద్దుటూరు, జనవరి 24, ప్రభాతవార్త
ప్రతి వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం తప్పనిసరి అని ప్రొద్దు టూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డి తెలిపారు. శుక్రవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపో ఉద్యో గస్తులతో భద్రతా సూక్తులతో ఆయన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నందు డిపో మేనేజర్ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడుపుతున్న ప్రతి డ్రైవరు రహదారుల సూచనలు తప్పకుండా పాటించాలని సూచించారు. అలాగే టూ వీలర్ పైన వెళ్లేవారు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని వివరించారు. ఈ కార్య క్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ లావణ్య, సూపర్ వైజర్ ప్రతాప్ రెడ్డి, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏ సమస్యనైనా మనోధైర్యంతో ఎదుర్కోవాలి

పులివెందుల రూరల్, జనవరి 24, ప్రభాతవార్త :



విద్యార్థులు చిన్న చిన్న సమస్యల కు పరిష్కారమే లేదన్నట్టుగా, మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకుడు రామ్‌లక్ష్మణ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు మనో ధైర్యం నింపడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామ్‌లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థులు యువతులు మానసిక సమస్యలకు పరిష్కారం ఉంటుందని ఎవరు కూ డా ఒత్తిళ్లకు లోనై తమ నిండు జీవితాలను బలి చేసుకోవాల్సిన అవసరం లేద ని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం నాయ కులు మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిరు ధాన్యాలపై అవగాహన

పులివెందుల రూరల్, జనవరి 24, ప్రభాతవార్త :



పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో శుక్రవారం తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం వారు అఖిల భారత జొన్న, చిరుధాన్యాల సమన్వయ పరిశోధన పథకం వారి షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక 202425 భాగంగా "చిరుధాన్యాలపై అవగాహన మరియు ప్రాసెసింగ్ యంత్రాల సందర్శన" అనే అంశం మీద ఎస్సి కులానికి చెందిన 30 మందికి శిక్షణా కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నుంచి వచ్చిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. ఎస్. కలీముల్లా చిరుధాన్యాల ఉపయోగాలు, ఆవశ్యకత, పోషకాలు, యంత్రాలు పై సంపూర్ణ అవగాహన కలిగించేలా కార్యక్రమంలో సుదీర్ఘంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, కళాశాల ఎల్.బి.ఐ అధికారి ఇంజనీర్ నజ్మా, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, స్నేహిత అమృత హ స్తం అధ్యక్షులు రాజు, కళాశాల పీ.డి రాజశేఖర్, వివిధ గ్రామాల నుంచి వచ్చి న అభ్యర్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం

రామసముద్రం జనవరి24 ప్రభాతవార్త



పీహెచ్‌సి నందు హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అభివృద్ధికి సంభంధించిన విషయాలను గురించి చర్చించారు. కమిటీ సభ్యులు ఎంపీపీ కుసుమకుమారి ఎంపిడిఓ భానుప్రసాద్, ఆర్ఐ వసీమ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్. లీల,చెంబకూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## బాలికలు ముందుకు సాగాలి



బద్వేలు అర్బన్, జన వరి 24, ప్రభాతవార్త
బాలికలు తమ ఉజ్వల భవిష్యత్తు కోసం పరిస్థితులను తట్టుకొని ముందుకు సాగి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని బిజెఎస్ఆర్ కళాశాల అధ్యాపకులు శంకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా కళా శాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆకాశంలో సగం అవకాశంలో సగం అంటూ అణుబాంబు ప్రయోగాలు, అంతరిక్ష యానాలు లాం టి జఠిలమైన రంగాల్లో సునయాసంగా మహిళలు రాణిస్తున్నారన్నారు. అయి నా నేటికి బాలికల విద్యా పురోగతి శాతం చాలా తక్కువగానే ఉండటంవిచా రకరం అన్నారు. పట్టణ ప్రాంతాల్లో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో మరింత వెను కబాటుతనం కనిపిస్తుందన్నారు. అవిద్య,అనారోగ్యం వివక్ష లాంటి కుటుంబ పరమైన సమస్యలే గాక లింగ వివక్ష, భ్రూణహత్యలు అత్యాచారాలు వంటి సామాజిక విషయాలలో ఆడ శిశువు భవితవ్యం కొట్టుమిట్టాడు తున్నదన్నారు. సమాజమంతా బాలికల హక్కుల రక్షణ కోసం నడుం మిగిలాంచవలసిన అవస రత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు మీనా, శ్రీలక్ష్ మి తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన కూలి రేట్లు తక్షణమే అమలకు జీవో విడుదల చేయాలి

లక్కిరెడ్డిపల్లి : జనవరి 24, ప్రభాతవార్త



పౌరసరఫరాల సంస్థ హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంపుదల13 నెలలుగా గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం మూలంగానే గోదాములు మూసివేసి బంద్ చేయాల్సి పరిస్థితి నెలకొన్నదని ఎఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పౌరసరఫరాల సంస్థ గోదామును మూసివేసి బంద్ చేసి మోకాళ్ళ మీద నిలబడి నిరసన చేపట్టారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ పాలక ప్రభుత్వాలు ని ర్వీర్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒ కసారి కూలి రేట్లు పెంచాల్సి ఉండగా కూలి రేట్లు జీవోల కోసం హమాలీలు ఆందోళన చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరం అన్నారు. ఒప్పుకున్న కూలి రేట్లు జీవోను తక్షణమే విడుదల చేసి కూలీ రేట్లు అరియర్స్ తో సహా అమలు చేయాలని కోరారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్వ యంగా చర్చల్లో పాల్గొని ఆమోదించిన కూలీ రేట్ల పెంపుదలను 25/ రూపా యల నుంచి 28/ రూపాయలకు విడుదల చేసి సమ్మెను విరివింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు జగదీష్ , సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు షఫీఉల్లా, ముబారక్, ఫరీద్ బాబా, ఫిరోజ్ ఖాన్, సురేష్, వెంకటేష్, ఆరిఫ్ పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్లు వెరిఫికేషన్

పుల్లంపేట జనవరి 24( ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని సచివాలయంలో శుక్రవారం వికలాంగుల పింఛన్ల పరిశీలన కార్యక్రమాన్న నిర్వహించినట్లు మండల అభివృద్ధి కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారి శ్రీధర్ రెడ్డిఒక ప్రకటనలో తెలిపారు. కడప రిమ్స్ నుంచి వచ్చిన డాక్టర్లఈ వికలాంగుల పింఛన్లు పరిశీలించడం జరిగిందని ఆయన వివ రించారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి ముత్తయ్య, సచివాలయం సిబ్బం ది, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి



లక్కిరెడ్డిపల్లి : జనవరి 24, ప్రభాత వార్త
బాలికలు అన్ని రంగాల్లో అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ దాద్ బీ అ న్నారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక జడ్పీ బా లికల ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుకొనుటకు పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. భారతదేశ మొట్టమొదట మహిళా ప్రధాని ఇందిరాగాంధీ, ఎంతోమంది మహిళలు క్రీడారంగంలో , వైమా నిక రంగం , ఇలా ఎన్నో రంగాలలో దేశం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తు న్నారన్నారు. హెడ్మాస్టర్ రమణమ్మ మాట్లాడుతూ ప్రస్తుతం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మహిళే అని, ఇలా ఎంతోమంది మహిళలు సామాజికంగా రా జకీయంగా ఆర్థికంగా అంది రంగాల్లో రాణిస్తున్నారన్నారు. బాలికలు విద్యార్థి దశలోనే విలువలతో కూడిన విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తును ఎంచుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ తులసమ్మ, లక్ష్మీదేవి, ఎంఎస్‌కేలు ప్రశాంతి, ప్రవీణ, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జాతీయ బాలికల దినోత్సవం విజయవంతం

కలికిరి, జనవరి 23, ప్రభాతవార్త:



మండలంలోని మహల్‌లో శుక్రవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుంధతీ ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహల్‌లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కిశోర బాలికలకు పౌష్టికాహారంపై, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

పెద్దమండెం జనవరి 24 ప్రభాతవార్త

బాలికల సంరక్షణ ఆరోగ్యం బాల్య వివాహాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అంగన్వాడి సూపర్వైజర్ నౌజియా బేగం అన్నారు శుక్రవారం ప్రపంచ బాలికల దినోత్సవం సందర్భంగా కలుచర్లలోని ఎన్నపల్లి కంచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ బాలికలు సామాజిక స్పృహ సామాజిక పరిస్థితులు మహిళా చట్టాలు బాల్య వివాహాల వల్ల కలిగే నష్టం మానసిక శారీరక ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ట్రాప్పింగ్ లప జాగ్రత్తగా ఉండాలన్నారు బాలికలు పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు చదువులపై ప్రత్యేక దృష్టి పెట్టి రాణించాలన్నారు. హెల్ప్ లైన్ 1098, 112, 181 లా పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఫోక్స్ చట్టం 2012 బాల్య వివాహాలు 2006 లపై కూడా అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలికల సంరక్షణపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రజా ప్రతప్ర ప్రత్యేక దృష్టి పెట్టి సంరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు అంగన్వాడి సిబ్బంది ఏఎన్ఎంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# భేటీ పడావో... బేటి బచావో

రాయచోటి జనవరి 24 ప్రభాతవార్త

రాయచోటిలోని కొత్తపేట లో ప్రభుత్వ జూనియర్ పాఠశాలలో బాలికల దినోత్సవ సందర్భంగా కొత్తపేట బాలికల పాఠశాల వేదికగా భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ శశికళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఆడ పిల్ల చదువుకునేందుకు వారి తల్లిదండ్రులు బాధ్యత ఎంతైనా వహించాల్సి ఉంటుందన్నారు ఆడబిడ్డ చదువుకుంటే దేశానికే వెలుగు అన్నారు ప్రస్తుత తరుణంలో దేశవ్యాప్తంగా ఎంతో మంది స్త్రీలు ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నారు అన్నారు. అందుకే ఆడబిడ్డను రక్షిద్దాం ఆడబిడ్డను చదివిద్దాం అనే నినాదాన్ని ముందుకు తీసుకెళుతున్నామన్నారు. అసిస్టెంట్ సిడిపిఓ సుగుణ మాట్లాడుతూ ఆడబిడ్డల యొక్క ఆవశ్యకతను సమాజంలోకి తీసుకెళ్లి ప్రజల్లోకి అవగాహన వచ్చేలా చూడాలన్నారు. శిక్షణ పొందిన మరియు విద్యావంతులైన తల్లులు లేకుండా దేశ పురోగతిని సాధించలేమన్నారు. దేశంలోనే స్త్రీలు సగం పైగా చదువుకోని వారే ఉండడం వారి అమాయకత్వం అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు నాగమణి సుగుణ శివ సుబ్బమ్మ జ్యోతి మరి అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు



# అర్హులందరికి ఇళ్ల స్థలాలు

## పీలేరులో అన్నా క్యాంటీన్



పీలేరు, జనవరి 24, ప్రభాతవార్త:

అర్హులందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్కుమారెడ్డి అన్నాడు. శుక్రవారం పీలేరులోని తిరుపతి మార్గం నూనెవిత్తుల కర్మాగారం, ఏపీఐఐసీ 3.4 లే అవుట్లలో పేదలకు ఇళ్ల మంజూరు చేయడానికి అనువైన స్థలాలను పరిశీలించారు. తిరుపతి మార్గంలోని నూనెవిత్తుల కర్మాగారం భూముల్లో అన్నా క్యాంటీన్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు విడతల వారిగా అమలు చేస్తుందన్నారు. ఈ క్రమంలోనే మొదటిసారిగా పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్, ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు, అన్నా క్యాంటీన్ ఏర్పాటు, ఎన్నికల హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. తదుపరి అర్హులందరికి ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు లేనివారికి ఇళ్లు కట్టిస్తుందని ఆయన అన్నారు. పీలేరులో పేదలకు అందుబాటులో అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసేందుకు కషిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పేదలకు ఇళ్ల స్థలాలకు ప్రతిపాదించిన భూముల్లో మ్యాపింగ్ చేసి లేఅవుట్లు సిద్ధం చేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. "ఈ కార్యక్రమంలో శ్రీకాంత్రెడ్డి, బాబురెడ్డి, నారే సతీష్, అమరనాథరెడ్డి, లక్ష్మీకర్, తహశీల్దారు భీమేశ్వరరావు, సర్వేయర్ కిరణ్మయి, తదితర తెదేపా నాయకులు, కృకర్తలు పాల్గొన్నారు.

## రాయల కూడలిలో

# రెపరెపలాడనున్న జాతీయ జెండా

## పట్టణంలో నూతన విద్యుత్ దీపాలు ఏర్పాటు



మైదుకూరు, జనవరి 24, ప్రభాతవార్త:

రాయల కూడలిలో 100 అడుగుల ఎత్తులో అతిపెద్ద జాతీయ జెండాను ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవంలో జెండా వందనం చేయనున్నారు. నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు, జాతీయ భావాన్ని, దేశభక్తిని కలిగి ఉండేలా రాయల కూడలి జాతీయ జెండా రెపరెపలాడుతుందని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దూర ప్రాంతం నుంచి వచ్చిన ప్రయాణికులు రాత్రి సమయంలో రాయలసీమకు మైదుకూరు సర్కిల్ అయినప్పటికీ బస్సు దిగితే కనీసం విద్యుత్ దీపాలు లేకుండా ఉండేవి ప్రయాణికులకు కూడా మైదుకూరులో ఉన్నామా లేదా అనే ఆలోచన వచ్చేది. కూటమి ప్రభుత్వంలో విద్యుత్ కాంతులతో పాటు జాతీయ జెండా రెపరెపలాడుతూ ప్రయాణికులకు కనువిందు చేయడానికి కొన్ని గంటలే మిగిలి ఉన్నాయి.

# ఆహారం, వ్యాయామమే ఆరోగ్యానికి రక్ష



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 24 ప్రభాతవార్త:

స్థానిక టిబి రోడ్డులోని వైవిఎస్ బాలికల పురపాలక ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఐఎంఏ సంస్థ ఒక అవగాహన సదస్సును ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు డాక్టర్ త్యాగరాజ రెడ్డి మాట్లాడుతూ ఈ తరం విద్యార్థులలో ఎక్కువగా రక్తహీనత,దృష్టిలోపం, ఎముకల బలహీనత మొదలైనవి అధికంగా కనిపిస్తున్నాయి కాబట్టి ఎక్కువగా తినే ఆహారంలో ఆకుకూరలు, దినుసులు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రధానకార్యదర్శి డాక్టర్ సాయిప్రసాద్ మాట్లాడుతూ బాలికలు చదువు ఆటలలో పడి నీళ్ళను తాగడం నిర్లక్ష్యం చేస్తుంటారని వాటర్బాటిల్ వెంట తెచ్చుకొని బడిలో ఉండగానే రెండు లీటర్ల నీటిని తాగాలని పరీక్షల సమయం సమీపిస్తున్నది కాబట్టి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పద్మజ బాలికలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు వాటికి పరిష్కార మార్గాలను సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనం ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు. డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక వికాసానికి ఆటలు ఎంతో ఉపకరిస్తాయని రోజు కాసేపు ఆటలు, వ్యాయామానికి తప్పనిసరిగా కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సమిత ప్రధానోపాధ్యాయ బాధ్యులు నాగార్జున రెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కాశీప్రసాద్రెడ్డి, ఉపాధ్యాయులు గంగాధర్నాయుడు పాల్గొన్నారు.

# నైపుణ్యం ఉంటే ఆదాయం సులభతరం



మదనపల్లె, జనవరి 24 ప్రభాతవార్త :

నైపుణ్యం ఉంటే సొంత ఊర్లలోనే సులభతరంగా ఆదాయం పొందవచ్చునని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ టౌన్‌హాలులో మెప్మా, హోమ్ ట్రయాంగల్ సంయుక్త ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్స్ ఫేస్-వన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వడ్రంగి సేవలు, ప్లంబింగ్, విద్యుత్, గృహోపకరణాలు, రిపేరింగ్, బ్యూటిషన్ సేవలకు సంబంధించి నైపుణ్యం పొందిన వారు ఎక్కడైనా సులభతరంగా ఆదాయం పొందవచ్చునన్నారు. వివిధ రకాల సేవలకు సంబంధించి పురుషులు, స్త్రీలు నైపుణ్యంలో ఎన్ఎస్‌డిసి ద్వారా శిక్షణ పొంది సర్టిఫికెట్ పొందాలన్నారు. శిక్షణలో అర్హత పొందిన వారికి హోమ్ ట్రయాంగిల్ ప్లాట్ ఫారం ద్వారా వీరిని ఆన్‌బోర్డు చేయడం ద్వారా జీవనోపాధి కల్పించబడుతుందన్నారు. చేతివృత్తుల్లో నైపుణ్యం పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ప్రభుత్వం కూడా చేతివృత్తుల వారికి వివిధ రకాల సబ్సిడీ రుణాలు అందించడం జరుగుతుందన్నారు. మహిళలు కూడా చేతి వృత్తుల్లో రాణించి ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబం అన్ని విధాల బాగుంటుందన్నారు. సమాజాభివృద్ధిలో మహిళలు కూడా ఎంతో కీలకంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, మున్సిపల్ కమీషనర్ ప్రమీల, మెప్మా పిఆర్‌పి మధుసూదన్‌రెడ్డి, మెస్మా సిసిలు, ఆర్‌పిలు, చేతివృత్తుల వారు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసమే మంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారు

రాయచోటి,జనవరి 24 ప్రభాత వార్త

మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషిచేస్తున్నారని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్ఎన్ కాలనీలోని టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి చౌకబారు ఆరోపణలు చేయడం బాధాకరం అన్నారు. శ్రీకాంత్ రెడ్డి 15 సంవత్సరాలు పాటు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి కన్నా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నాయకత్వంలో ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో బోర్లు, మోటర్లు, పైపులైన్లు వేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో గతంలో వై.సి.పి నాయకులు ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి చేశారని తెలుగుదేశం పార్టీ నాయకులు అలాంటి కార్యక్రమాలు చేయలేదన్నారు. నియోజకవర్గంలో నిజాయితీగా పాలన సాగిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో రూ. 290 కోట్ల వ్యయంతో 28 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు త్వరలో టెండర్లు పిలవనున్నారాన్నారు. అసంతృప్తి కాలువ నిర్మాణం చేపడతామన్నారు. వెలిగల్లు, నాగిరెడ్డి రిజర్వాయర్లకు ఎత్తిపోతలతో నీటిని నింపుతామన్నారు. అందులో బాగంగా ప్రతి చెరువుకు ప్రతి ఎకరాకు ఈ ఐదు సంవత్సరాలలో సాగునీరుతో సస్యశ్యామలం చేస్తామన్నారు. అలాగే మైనార్టీల కోసం మరో 20 పడకల ప్రసూతి ఆసుపత్రికి నిధులు మంజూరు చేయిస్తామన్నారు. త్వరలో నియోజకవర్గ ప్రజలకు ఇంటి స్థలాలు, పక్కా గృహాలు నిర్మిస్తామన్నారు. రాయచోటి నుంచి తిరుమలకు, విజయవాడకు నూతన రవాణా బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, అలాగే నూతన బస్సు సౌకర్యాలు కల్పించామన్నారు. నియోజకవర్గంలోని నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు మౌలిక సదుపాయాల కోసం బోర్లు వేయించాం సిమెంట్ రోడ్లు వేయించాం చాలా చోట్ల నీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేశాం. మాది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని ప్రతిపక్ష నాయకులు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు నర్సారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు గాజుల ఖాదర్ భాష,చెన్నూరు అన్వర్ భాష, అర్చన విద్యాసంస్థల అధినేత మదన్మోహన్ రెడ్డి,మాజీ సర్పంచులు నాగేశ్వర్ నాయుడు, వెంకట్రామిరెడ్డి,మాజీ ఎంపీటీసీలు శివ ప్రసాద్ రెడ్డి, కొండా భాస్కర్ రెడ్డి,టీడీపీ నాయకులు అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి,రవీంద్రారెడ్డి, మదనమోహన్, చిన్న రెడ్డయ్య యాదవ్, జాఫర్ అలీ,విష్ణువర్ధన్ రెడ్డి బొగ్గుల భాష, తదితరులు పాల్గొన్నారు.



# బాలికలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది



బద్వేలు రూరల్ ,జనవరి 24 , ప్రభాతవార్త

లింగ వివక్ష కారణంగా బ్రూణ హత్యలు , తదితర కారణాలతో అనేకమంది బాలికలు బలి అవుతున్నారని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం బాలిక దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సమాజంలో బాలికలను ఎదుర్కొంటున్న సవాలపై గురించి అవగాహన కలిగించడం క్షీణిస్తున్న లింగ నిష్పత్తి సమస్యపై దృష్టి పెట్టి తెలియజేయడమైనది. బాలికల నిష్పత్తిని పెంచే దానికి భారత ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వం వారు బాలికలను రక్షిద్దాం బాలికను చదివిద్దాం, కస్తూర్బా స్కూల్స్ ప్రవేశపెట్టడం నేషనల్ న్యూట్రిషన్ మిషన్ స్థాపించడము బాలికల రక్షణ దిశ చట్టాలను అమలు చేయడం ప్రభుత్వం వారు, స్కాన్ సెంటర్ నందు లింగ నిర్ధారణ అనే పరీక్షలను చేసే వారికి జరిమానా మరియు శిక్ష అర్హులు అని పేర్కొనడమైనది, ఈ హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య ఐసిడిఎస్ సూపర్వైజర్ ఏఎన్ఎం వై చెన్నమ్మ ,అనిత, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం



చిట్వేలి, జనవరి 24, ప్రభాతవార్త:

జాతీయ బాలికల దినోత్సవాన్ని చిట్వేలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారిని నిర్మలా జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తాను మాట్లాడుతూ లింగ వివక్ష ను విడాలని ఆడ మగ సమానమన్నారు. ఆడపిల్లల భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు ప్రోత్సహించడం చట్ట విరుద్ధమని హెచ్చరించారు. బాలికలతో పాటు బాలురకు సమాన హక్కులున్నాయని ప్రభుత్వం కల్పించిన చట్టాలను, అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. బాలిక ఉన్నత విద్యను సాధించినప్పుడే సమాజంలో గౌరవం దక్కుతుందని గుర్తు చేశారు. తదుపరి ప్రధాన వీధుల్లో బాలికల సంరక్షణ ఆవశ్యకత పై నినాదాలు చేస్తూ మానవహారం నిర్వహించి రక్షణ బాధ్యత మన అందరిదని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు షబీర్ అహ్మద్, సూపర్వైజర్లు వసుంధర సురేఖ రాణి, బోధన సిబ్బంది సుధామణి, దీప, లక్ష్మి, ప్రభావతి, సాయి కుమారి బాలికలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం అధికారికంగా ప్రకటించడం హర్షణీయం



బద్వేలు అర్బన్, జనవరి24, ప్రభాతవార్త:

ఎన్నికల సమయంలో ఆర్యవైశ్యులకు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటిస్తామని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంట అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం సంతోషకరమని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆర్యవైశ్యులను గుర్తించి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం అభినందనీయమన్నారు. ఈ నెల 31వ తేదీన జరగబోవు అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పెనుగొండ, కడప, బద్వేలు, మైదుకూరు, ప్రొద్దుటూరు లతో పాటు అన్ని జిల్లాలలో నిర్వహించాలని ప్రభుత్వం జీవో జారీ చేయడం శుభ పరిణామమన్నారు. కావున అన్ని ఊర్లలో అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు ప్రభుత్వ అధికారులను ఆహ్వానించి అమ్మవారి చరిత్రను అందరికీ తెలియజేయాలని ప్రకటన పలువురికి తెలిపారు. ఆర్యవైశ్యులందరూ కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని, అలాగే అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం అధికారికంగా ప్రకటించేందుకు ఎంతో కృషిచేసి ప్రతిపాదన తెలిపిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంటు చైర్మన్ దూండే రాకేష్‌కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# కొత్త అల్లుళ్ళుతో కళకలలాడిన రామసముద్రం



రామసముద్రం, జనవరి 24 ప్రభాతవార్త :

రామసముద్రం మండలం, తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో శుక్రవారం అంగరంగ వైభవంగా సంక్రాంతి పండుగను జరుపుకొన్నారు. ఇదే గ్రామంలో గురువార ఆనవాయితీగా కొన్ని ఏళ్ళుగా సంక్రాంతి పండుగను జరుపుకోవడం జరుగుతుంది. గత వార ఇదే గ్రామానికి చెందిన యువకుడు సురేష్‌బాబు మృతి చెందడంతనో మరో వారినిక సంక్రాంతి పండగ వాయిదా పడింది. ఈ రోజు జరిగిన సంక్రాంతి వేడుకల్లో రాష్ట్ర మైనార్టీ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు ఎస్ఏ మస్తాన్, ముల్‌బాగల్ తాలూకా ఆవుని మాజీ సర్పంచ్ విజయకుమార్‌రాజు, గ్రామ పెద్దలు చంద్రారెడ్డి, కోగర్‌రెడ్డి, అన్సర్‌బాషా, వేణుగోపాల్‌రాజు, దామోదర్‌రెడ్డి, వివి.రాజు, మల్లికార్జున, మంజు శంకర్, తారక్, వెంకట్, సుందరం, జశ్వంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, భరత్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామ పెద్దలు ముఖ్య అతిధులుగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్, ఆవని విజయకుమార్ రాజు, జివి.శివారెడ్డిలను ఘనంగా సత్కరించారు. అనంతరం వీరి సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎంతో వైభవంగా జరిగిన ఈ సంక్రాంతి వేడుకల్లో పలువురు పాల్గొని మారెమ్మ అమ్మవారిని దర్శించుకొన్నారు. అనంతరం పశువులతో కలసి కాటమరాజు గుడివద్ద ఎనన పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# సిమెంట్ రోడ్డు పనులకు భూమి పూజ

చిట్వేలి,జనవరి 24, ప్రభాతవార్త:



ప్రతి పల్లెకు మౌలిక వసతులను కల్పించి అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ కె కె చౌదరి,యువ నాయకులు సాయి వికాస్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం స్థానిక సి కందులవారిపల్లి పంచాయతీ పరిధిలోని రెడ్డివారి పల్లి గ్రామం నందు 20 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి వారు భూమి పూజ చేశారు. అనతి కాలంలోనే గ్రామాల అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక మార్కు సాధించిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాలు రామాంజనేయులు,లారీ సుబ్బారాయుడు, యువ నాయకులు కాకర్ల నాగార్జున, స్థానిక సర్పంచ్ యమాల శ్రీదేవి, ఉప సర్పంచ్ బాలు రెడ్డయ్య, రాయన సుబ్బారాయుడు, మన్నూరు సుదీర్ రెడ్డి, వెంకటేష్ రాజు, అనంతయ్య యాదవ్, చౌడవరం మురళి రెడ్డి, కొనిశెట్టి సుబ్బారాయుడు, సత్యనారాయణ, దుగ్గిన పాపయ్య నాయుడు, కరీం భాష తదితరులు పాల్గున్నారు.

# లంకమలలో పురాతన శిల్ప రేఖాచిత్రాలు

సిద్దవటం, జనవరి 23, ప్రభాతవార్త:

లంకమల అభయారణ్యం ఆరంభం నుంచి మానవ మనుగడకు మూలాధారంగా విరాజిల్లుతోంది. లంకమల అభయారణ్యం అత్యంత విశిష్టమైంది. ఆరంభం నుంచి మానవ మనుగడకు మూలధారంగా విరాజిల్లుతోందది. క్రీ.పూ కొండలపై చిత్రీకరించిన పలు రకాల శిల్ప రేఖా చిత్రాలు సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. వేలాది సంవత్సరాలుగా ఇవి చెక్కు చెదరకుండా ఉన్నాయంటే ఆశ్చర్యం కలగకమానదు. సిద్దవటం లంకమల అభయారణ్యంలోని సిద్దవటం, మద్దూరు, కొండూరు, రోలబోడు అడవుల్లోని కొండలపై ఉన్న ఈ పురాతనమైన చిత్రాలను సిద్దవటం అటవీక్షేత్రాధికారిణి కళావతి గుర్తించారు. వీటిలో మానవాకృతులు, సర్పాలు తదితర చిత్రాలున్నాయి. కొన్ని స్పష్టంగా లేక అడ్డదిడ్డంగా కనిపిస్తున్నాయి. మరికొన్ని అద్భుతమైన నైపుణ్యంతో చిత్రీకరించినట్లుగా ఉన్నాయి. ఈ విషయమై కళావతి మాట్లాడుతూ అటవీ సంరక్షణలో భాగంగా లంకమల అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తుండగా కొండ చిత్ర, విచిత్రమైన శిల్ప చిత్రాలు కనిపించడంతో పాటు వాటిని పొటోలు తీశాయన్నారు. అవి ఆదిమానవులు చెక్కినవా లేదా రాజుల పరిపాలనలో కళాకారులు గేసినవా అనేది తెలియాల్సి ఉందని వివరించారు. వీటి సంరక్షణ, అభివృద్ధికి అటవీశాఖ నిర్వహణ ప్రణాళిక కింద చేర్చాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదించామని తెలిపారు.



# పంట నమోదు ఈకేవైసీ తప్పనిసరి

ములకలచెరువు జనవరి 24 ప్రభాతవార్త



రైతు సాగు చేసిన పంట నమోదు, ఈకేవైసీ తప్పనిసరిగా వ్యవసాయ సిబ్బంది చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి రామచంద్రనాయక్ తెలిపారు. శుక్రవారం ములకలచెరువు మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ములకలచెరువు పిటిఎం, మండలాలకు చెందిన వ్యవసాయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రామచంద్రనాయక్ మాట్లాడుతూ పంట నమోదు, ఈ కేవైసీ తప్పనిసరిగా చేయాలని, గ్రామాలలో ఈకేవైసీని రెండు రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. రోజు సి ఎల్ ఎస్ మరియు ఎంపీ ఎస్ఎస్ పంటల యొక్క చీడపీడలను సూక్ష్మ పోషక లోపాలను యాప్ నందు రోజు నమోదు చేయాలని సూచించారు. అలాగే ఆర్ఎస్కే లలో అన్ని రకాల ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ మదనపల్లె శివ శంకర్, మండల వ్యవసాయ అధికారులు లీలాకుమారి, ప్రేమలత, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన

వాల్మీకిపురం, జనవరి 24 ప్రభాతవార్త ః

నకిలీ వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్ఎం సావిత్రి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ పీవీసీ ఉన్నత పాఠశాల ఆవరణలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ( భారతీయ ప్రమాణాల సంస్థ) వారి ఆధ్వర్యంలో స్టాండర్డ్స్ క్లబ్ సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశానికి హాజరైన విద్యార్థులను ఉద్దేశించి స్టాండర్డ్ క్లబ్ సభ్యులు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం పాఠశాల స్థాయి నుంచినే విద్యార్థులకు అవగాహన కల్పిస్తుందన్నారు. అనంతరం విద్యార్థులకు నకిలీ వస్తువుల పట్ల అవగాహన కల్పించారు ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదుబహుమతుల తోపాటు ప్రశంసాపత్రాలను హెచ్ఎం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణప్ప, కల్పలత, ఉషారాణి, ఉషాకుమారి, తారాదేవి, నాగరాజ, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

సిద్దవటం, జనవరి 23, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన సిద్దవటం పురవీధుల్లో జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా శుక్రవారం అంగన్‌వాడీ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీ నిర్వహించామని బాలికల యొక్క విద్య ప్రాముఖ్యత బాలికలు ఉన్నత చదువు చదివి ఉన్నత స్థానం అధిరోహించాలని మరియు సంరక్షణ గురించి తెలియజేయడం జరిగిందని బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని 18 సంవత్సరాలు దాటిన తరువాత వివాహాలు చేయాలని బాలికల హక్కుల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలు

వీరబల్లి, జనవరి 24, ప్రభాతవార్త:



మండలంలో గత సోమవారం నుండి పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వీరబల్లి పంచాయతీలో పెద్దివీడు గ్రామంలోనీ రెడ్డివారిపల్లి, రుకావాండ్లపల్లి నందు పశు ఆరోగ్య శిబిరమును నిర్వహించడం జరిగింది. డాక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా రైతులకు పశువులపై వాటి జబ్బులు పట్ల ముందు జాగ్రత్తలు ఎలా తీసుకోవాలన్నది పై విషయాలు పైన అవగాహన కలిగించారు. అదేవిధంగా పశువులకు పశు వైద్య సిబ్బంది ద్వారా చికిత్సలు నిర్వహించారు. దాదాపు 1343 పైగా పశువులకు చికిత్సలు నిర్వహించడం జరిగింది. మండలంలోని పశువైద్య సిబ్బంది ఒక టీముగా వెళ్లి ఈ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ వో జయప్రకాష్, ఎల్ ఎస్ ఏ సిద్దమ్మ, విఏ చెల్లు గణేష్,, వైద్య సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.